APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | గురువారం | 02 ఏప్రిల్ 2026 | సంపుటి : 17 | సంచిక : 205 | పేజీలు : 12 | వెల : 5/-



## నేడు నగరంలో హనుమాన్ శోభాయాత్ర

- 3వేల మందితో పోలీస్ బందోబస్తు

2లో

## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు

**96765 49223**

నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- సభలో బిల్లు ప్రవేశ పెట్టిన నిత్యానంద రాయ్
- చర్చలో పాల్గొన్న 11 పార్టీల ఎంపిలు
- ఏకగ్రీవంగా ఆమోదించిన సభ
- వైకాపా సభ్యుల వాకౌట్



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు దీనిపై చర్చ జరిగింది. తెదేపా, భాజపా, జనసేన, కాంగ్రెస్, వైకాపా, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. లోక్‌సభలో ఆమోదం పొందిన అనంతరం ఈ బిల్లు రాజ్యసభకు వచ్చినట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. గురువారం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ దీన్ని రాజ్యసభలో ప్రవేశ పెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మొదలు దాదాపు గంటసేపు బిల్లుపై చర్చ జరిగే అవకాశం ఉంది. అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంతో

మిగతా 2వ పేజీలో...

## అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక

- రాజధానిపై సందిగ్ధతకు ఇక తెరపడినట్లే
- ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు హర్షం



2లో

## 800 సార్లు యుద్ధ విమానాలు.. 16వేలకు పైగా బాంబులు..

- ఇదీ ఇరాన్‌పై ఇప్పటివరకు కొనసాగిన దాడుల తీరు
- వివరాలు వెల్లడించిన ఇజ్రాయెల్ మిలిటరీ శాఖ
- నెల రోజులకు పైగా ఇరాన్‌పై భీతావహ యుద్ధం
- పెద్ద ఎత్తున ధ్వంసమైన ఇరాన్ డిఫెన్స్ వ్యవస్థ
- మరో ఐదు వేల టార్గెట్లను గుర్తించినట్లు వెల్లడి



2లో

## యుద్ధం ముగింపునకు మేం సిద్ధమే

- అయితే కొన్ని షరతులు వర్తిస్తాయన్న ఇరాన్
- భవిష్యత్‌లో దాడులు చేయమనే హామీకి డిమాండ్
- అప్పటివరకు కాల్పుల విరమణకు వ్యతిరేకమని వెల్లడి
- ఇప్పటిదాకా అమెరికాతో ఎలాంటి చర్యలు లేవని స్పష్టం
- హర్మూజ్‌ను తెరిస్తే యుద్ధం ఆగినట్లు కాదని హెచ్చరిక
- యుద్ధం ముగింపు కోసం ఎదురుచూస్తున్న ప్రపంచం



2లో

## మంత్రి పొంగులేటి అక్రమాలపై

# హౌజ్ కమిటీ కోరాం

- సిఐడి విచారణ జరిగితే తేలేదేమీ ఉండదు
- కడియం ఏ పార్టీలో ఉన్నాడో తెలపాలన్నాం
- ఇవన్నీ అడిగితే కేసులా?
- ప్రతిపక్ష నేతలకు వేధింపులా?
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్రంలో జరిగే మైనింగ్ స్కామ్‌ను హరీశ్ రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా బయట పెట్టారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. మైనింగ్ స్కామ్ మీద హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశామని పేర్కొన్నారు. హౌస్‌కమిటీ వేయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సమస్య అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై సీఐడీ ఎంక్వైరీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని.. మంత్రి మీద సీఐడీ ఎంక్వైరీ వేస్తే న్యాయం ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. మంత్రిని సీఐడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంటుందా అని కౌశిక్ రెడ్డి అడిగారు. అందుకే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరితో ముఖ్యమంత్రి మాట్లాడించారని చెప్పారు. దానం నాగేందర్ నోటికొచ్చినట్లు మాట్లాడి బెదిరించారని తెలిపారు. అన్నం పెట్టిన కేసీఆర్ గురించి కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు. సిట్టింగ్‌ను కాదని కడియం శ్రీహరికి కేసీఆర్ టికెట్ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకే నువ్వు ఏ పార్టీలో ఉన్నావని కడియం శ్రీహరిని అడిగామని తెలిపారు. తనతో పాటు బీఆర్ఎస్ సభ్యులందరూ అడిగారని, ఇది తప్పా అని నిలదీశారు. కాంగ్రెస్ వాళ్ల దగ్గర ఎందుకు కూర్చున్నావని ప్రశ్నించాం.. అది తప్పా. నువ్వు ఏ పార్టీ

మిగతా 2వ పేజీలో...



## అడ్డగోలు పోస్టులకు ఇక అడ్డుకట్ట!

- సోషల్ మీడియా వ్యతిరేక పోస్టులపై ఆంక్షలు
- బిల్లు తీసుకురాబోతున్న కేంద్ర ప్రభుత్వం

2లో




## పంచాయతీల వికాసం!

- కేంద్ర పంచాయతీరాజ్ శాఖ గుడ్ గవర్నెన్స్ పురస్కారాలు ప్రకటన
- తెలంగాణ నుంచి రెండు పంచాయితీలు ఎంపిక
- హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర పీఆర్ శాఖ మంత్రి సీతక్క

2లో

# రేషన్‌కార్డులు తొలగిస్తారా?

- దుర్మార్గపు చర్య అంటూ కవితక్క ధ్వజం
- 5లక్షలు ఇచ్చామని, 15లక్షలు తొలగించే కుట్ర
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జాగృతి అధినేత్రి కవిత



**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్‌కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్‌కార్డుల ఏరివేతలను వెంటనే నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ..

మిగతా 2వ పేజీలో...

# ఒరా'కిల్' జాబ్స్!

- ప్రపంచవ్యాప్తంగా భారీ కుదుపు
- 30వేల మంది టెక్కీల తొలగింపు
- అందులో 12వేల మంది భారతీయులే




**న్యూయార్క్:** అమెరికా టెక్ దిగ్గజం ఒరాకిల్ మంగళవారం ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టింది. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 1.62 లక్షల మంది సిబ్బందిలో 18 శాతం, అంటే దాదాపు 30,000 మందిని తొలగించినట్లు సమాచారం. వీరిలో ఏకంగా 12వేల మంది భారతదేశానికి

మిగతా 2వ పేజీలో...

# ఎండిపోతున్న జూరాల ప్రాజెక్ట్

- మహబూబ్‌నగర్‌కు ప్రాణాధారం
- ప్రస్తుతం డెడ్‌స్టోరేజీకి చేరుకున్న జలాశయం
- ఆందోళన చెందుతున్న ఆయకట్టు రైతాంగం
- కర్నాకటతో మాట్లాడనున్న మంత్రి ఉత్తమ్‌కుమార్



**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణాధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం ఆందోళన చెందుతోంది. దీంతో సాగునీటితో పాటు, తాగునీటి కష్టాలు తప్పేలా లేవు. ఎండలు ముదురుతున్న కొద్దీ ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు పడిపోవడంతో కోయిల్ సాగర్ లిఫ్ట్ మోటార్లకు నీరు అందడం లేదు. దీని ప్రభావం కోయిల్ సాగర్ చివరి ఆయకట్టుపై తీవ్రంగా పడుతోంది, సాగునీరు అందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని , సంబంధిత మంత్రిని కోరారు. మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఈ సాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన

మిగతా 2వ పేజీలో...




## నేటి నుంచి భూభారతి అమలు

- ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

2లో




## జిఎస్టీ వసూళ్లలో 8.8శాతం వృద్ధి

- మార్చిలో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు

2లో

# దోచుకోవడానికే అమరావతి ప్లాన్

- అబద్దాలు, అడ్డగోలు సంపాదన బాబు నైజం
- రాష్ట్రానికి రాజధాని అన్నది ఎక్కడా లేదు
- కేంద్రానికి మాత్రమే రాజధాని అవసరం
- మావిగన్ అంటూ కొత్త ఆలోచన ప్రకటించిన జగన్



**అమరావతి, నీలగిరివార్త :** చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న దురదృష్టమని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అమరావతి పేరుతో దోపిడీకి రంగం సిద్ధం చేశారని మండిపడ్డారు. అబద్దాలు, అడ్డగోలు సంపాదన చంద్రబాబుకు తెలిసిన విద్య అని అన్నారు. చంద్రబాబుకు నిజాయితీ, చిత్తశుద్ధి లేవని, ఆయన దృష్టిలో పరిపాలన అంటే కేవలం అవినీతి, దోపిడీ మాత్రమేనని జగన్ దుయ్యబట్టారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జగన్ నిప్పులు చెరిగారు. గత వారం శాసనసభలో అమరావతిపై ప్రవేశ పెట్టిన తీర్మానం కేవలం ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నమని జగన్ విమర్శించారు. అసలు రాజ్యాంగంలో రాష్ట్రానికి 'రాజధాని' అనే పదమే లేదని, కేవలం దేశానికి మాత్రమే రాజధాని ఉంటుందని స్వయంగా మంత్రి పార్థసారధి చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాజధాని అనేది రాష్ట్రాల ఇష్టమని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ రాజధానులను తామే నిర్ణయించుకున్నాయని తెలిపారు. అలాంటప్పుడు

మిగతా 2వ పేజీలో...

## మృత్యువులా దూసుకొచ్చిన కారు

- నేడు వివాహ నిశ్చితార్థం...
- అంతలోనే రోడ్డు ప్రమాదం
- ప్రమాదంలో యువకుడు మృతి




2లో

## రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం

- 29మంది దుర్మరణం చెందినట్లు ధృవీకరణ



2లో



## ఈ వేసవిలో మండుటెండలే

- మూడు నెలలు ఎండలు, వడగాలులు తప్పవు
- భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

2లో

## కొండగట్టు ఆలయంలో అపశృతి

- కూలిన చలువ పందిళ్లు
- 15మందికి గాయాలు
- నాసిరకపు పనుల వల్లేనని భక్తుల ఆగ్రహం

2లో

# హైదరాబాద్‌లో కుళ్లిన మాంసం!

- మంగళ్‌హాట్ గోదాంపై పోలీసులు దాడి
- హోటళ్లకు చచ్చిన మేకల మాంసం సరఫరా
- కుళ్లిన పది టన్నుల మాంసం స్వాధీనం



**హైదరాబాద్, నీలగిరివార్త :** హైదరాబాద్ నగరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరో కల్తీ మాంసం ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు గోదాములపై మెరుపు దాడులు నిర్వహించి సుమారు 10 టన్నుల కుళ్లిన మాంసాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గోల్కొండ టాస్క్‌ఫోర్స్, హెచ్-ఫాస్ట్, జీహెచ్ఎంసీ అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళ్‌హాట్‌లోని గోదాములపై దాడులు నిర్వహించగా, నిల్వ ఉంచిన భారీ మొత్తంలో ఈ కుళ్లిన మాంసం బయట పడింది. ఈ దందా

మిగతా 2వ పేజీలో...

APTEL 2009/31957
నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
గురువారం
02 ఏప్రిల్ 2026

# నేడు నగరంలో హనుమాన్ శోభాయాత్ర

## 3వేల మందితో పోలీస్ బందోబస్తు



**హైదరాబాద్, నీలగిరివార్త :** నగరంలో హనుమత్ జయంతికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. హనుమత్ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించడం ఏటా ఆనవాయితీ. ఏప్రిల్ 2న శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. ప్రధాన యాత్రలో సుమారు 168 శోభాయాత్రలు కలవనున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 3వేలమంది పోలీసుసిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. వలంటీర్లకు తగిన శిక్షణ ఇచ్చి, రోప్ పార్టీలను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు.ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా మళ్లించాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# యుద్ధం ముగింపునకు సిద్ధమే



## షరతులు వర్తిస్తాయన్న ఇరాన్

**టెహ్రాన్ :** అమెరికా- ఇజ్రాయెల్‌తో కొనసాగుతోన్న యుద్ధాన్ని ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పేర్కొన్నారు. అయితే, తమకు కొన్ని బలమైన హామీలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. యుద్ధం ముగించాలంటే తాము విధించిన షరతులకు అంగీకరించాలని ఇరాన్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ముఖ్యంగా భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కావనే బలమైన హామీ ఇవ్వాలన్నారు. అప్పుడు ఈ యుద్ధం ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇరాన్ అధ్యక్షుడితో జరిగిన సంభాషణ తర్వాత ఆంటోనియో కోస్టా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులను తగ్గించుకోవాలని కోరారు. దౌత్య మార్గాలతో సమస్యను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం గురించి ప్రస్తావించారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నుంచి తనకు నేరుగా సందేశాలు అందుతున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. అయితే, ఆ దేశంతో చర్చలు జరుపుతున్నామనేది దాని ఉద్దేశం కాదన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని సందేశాలు మధ్యవర్తుల ద్వారా కూడా వచ్చాయన్నారు. యూఎస్‌తో తాము ఎలాంటి అధికారిక చర్చలు జరపడం లేదని.. ఆ దేశం చేసిన ప్రతిపాదనలపై తాము ఇంకా స్పందించలేదని వెల్లడించారు. కాల్పుల విరమణకు తాము అంగీకరించమని.. యుద్ధం ముగింపును మాత్రమే తాము కోరుకుంటున్నామని అరాగ్చీ స్పష్టం చేశారు.

# ఇరాన్‌పై 800 సార్లు యుద్ధ విమానాల దాడి

## 16వేలకు పైగా బాంబులు వేసిన ఫైటర్లు.. వెల్లడించిన ఇజ్రాయెల్ మిలిటరీ శాఖ



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** దాదాపు నెల రోజులకు పైగా ఇరాన్, దాని మిత్ర దేశాలపై అమెరికా సహకారంతో ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ దాడులకు సంబంధించిన వివరాలను తాజాగా ఐడీఎఫ్ పంచుకుంది. యుద్ధం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 800 సార్లు తమ యుద్ధ విమానాలు ఇరాన్ పైకి దూసుకెళ్లాయని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ ఫైటర్‌జెట్లు 16వేలకు పైగా బాంబులను జారవిడిచినట్లు తెలిపింది.ఇరాన్ ప్రముఖ నాయకులు, మిలిటరీ కమాండర్లు, హెడ్‌క్వార్టర్లు, అణు స్థావరాలు, ఆయుధ తయారీ కేంద్రాలు, బాలిస్టిక్ క్షిపణి లాంచర్లు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ధ్వంసంచేశాం. యుద్ధం మొదలైన నాటినుంచి 4వేల లక్ష్యాలపై 10వేలకు పైగా దాడులు చేశాం. దాదాపు 16వేల బాంబులను జారవిడిచాం. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన 2వేల మందికి పైగా సైనికులు, కమాండర్లు హతమయ్యారు. కేవలం 40 సెకన్లలోనే 40 మందికి పైగా సీనియర్ అధికారులను అంతమొందించాం అని ఐడీఎఫ్ వెల్లడించింది. మరో 5వేల కొత్త టార్గెట్లను కూడా గుర్తించినట్లు తెలిపింది. ఇరాన్, దాని అనుబంధ గ్రూప్‌లు తమపై బెదిరింపులకు పాల్పడుతున్నాయని, వాటిని అడ్డుకోవడమే తమ లక్ష్యమని ఐడీఎఫ్ పునరుద్ఘాటించింది. మరోవైపు అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా యుద్ధంపై స్పందించింది. ఇరాన్‌లోని భూగర్భ లక్ష్యాలను కూడా ఛేదించినట్లు వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను తాజాగా విడుదల చేసింది.

# నేటి నుంచి భూభారతి అమలు

- ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమనగల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి, నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు. భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వేనంబర్‌కు భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు. ధరణిలో 36 మాడ్యూల్స్ ఉండగా.. వాటి గందరగోళానికి చెక్‌పెడుతూ భూభారతిలో అన్నింటినీ ఒకే చాప్టర్ కిందకు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు.

# ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

## భారత వాతావరణశాఖ హెచ్చరిక



**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్రంలో ఈ వేసవి సీజన్ మొత్తం ఎండ మంట పుట్టించనుంది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు పగటి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదుకానున్నాయని వాతావరణ వాఖ హెచ్చరించింది. వచ్చే మూడు నెలలు రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారే అవకాశం ఉంది.ఈ మూడు నెలల్లో ఎక్కువ రోజులు వడగాడ్పులు వీయనున్నాయి. ఏప్రిల్‌లో సగటున మూడు, నాలుగు రోజులు, మే, జూన్ నెలల్లో పది, అంత కంటే ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. రాత్రి వాతావరణం కూడా వేడిగానే ఉండనుంది. దేశంలోని 95 శాతం ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఏప్రిల్‌లో రాష్ట్రంలోని గోదావరి జిల్లాలు తప్ప మిగిలిన ప్రాంతాల్లో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. మార్చిలో సాధారణ వర్షపాతం 29.9 మిల్లీమీటర్లకుగాను 33.7 మిల్లీమీటర్లు నమోదైంది. 1901 నుంచి ఇప్పటి వరకు మార్చిలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోద వడం ఇది 32వ సారి. పసిఫిక్ మహాసముద్రంలో లానినా చివరిదశకు చేరుకుంది. కొద్దిరోజుల్లో తటస్థ పరిస్థితులకు చేరుకునే అవకాశం ఉందని అంతర్జాతీయ మోడల్స్ వెల్లడిస్తున్నాయి. దీనికి అనుగుణంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకు తటస్థ పరిస్థితులు కొనసాగుతాయని, జూన్(నైరుతి రుతుపవనాల ప్రారంభం) నుంచే ఎల్‌నినో మొదలవుతుందని ఐఎండీ అంచనా .

# సోషల్ మీడియా వ్యతిరేక పోస్టులపై ఆంక్షలు

## బిల్లు తీసుకు రాబోతున్న కేంద్ర ప్రభుత్వం



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే.. ఇకపై చర్యలు తీసుకునేందుకు కేంద్రం సమాయత్తమవుతోంది. అలాంటి పోస్టులు పెట్టే వారికి నేరుగా కేంద్రం నోటీసులు జారీ చేయనుంది. అలాగే ఆ పోస్ట్‌ను షేర్ చేసే వారిపై సైతం కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపక్రమిస్తోంది. అందుకోసం దేశ భద్రత పేరిటి కొత్త ప్రతిపాదనలను కేంద్రం తీసుకు వస్తుంది. అందుకోసం ఐటీ రూల్స్ సవరణకు కేంద్రం ఇప్పటికే సిద్ధమైంది. దాంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై సోషల్‌మీడియా ఖాతాలో ఏదైనా వ్యతిరేక పోస్టు పెడితే ఇక చట్ట పరమైన శిక్షలు తప్పవు.ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సోషల్‌మీడియా వేదికల ద్వారా ఇకపై ఏదైనా పోస్ట్ చేస్తే, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖల నుంచి నోటీసులు అందుకునే అవకాశం ఉంది. ఇక ఆన్‌లైన్ వేదికలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే యూజర్లు, కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లను సైతం న్యూస్ పబ్లిషర్లుగానే ఇకపై కేంద్రం చూడబోతున్నదన్నది స్పష్టం కానుంది.మైనా అభ్యంతరకర పోస్టులు పెడితే.. నేరుగా యూజర్లకే నోటీసులు పంపాలనే సమాలోచన కేంద్రం చేస్తోంది. ఈ మేరకు ఐటీ నిబంధనలతోపాటు 2021లో కొన్ని సవరణలు ప్రతిపాదిస్తూ సోమవారం కేంద్రం ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. దీనిపై ఏప్రిల్ 14వ తేదీ నాటికి అభిప్రాయాలు తెలియజేయాల్సి ఉందని కేంద్రం స్పష్టం చేసింది.

# రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం


## 29మంది దుర్మరణం చెందినట్లు ధృవీకరణ



**మాస్కో :** క్రిమియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. రష్యాకు చెందిన సైనిక విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 29 మంది దుర్మరణం చెందారు. ఆంటోనోవ్- 26 మోడల్‌కు చెందిన విమానం మంగళవారం సాయంత్రం 6 గంటలకు క్రిమియా ద్వీపకల్పం మీదుగా వెళ్తోంది. అదే సమయంలో ఆ విమానానికి రాడర్‌తో సంబంధాలు తెగిపోయాయి. అయితే ఆ విమానం ఒక కొండను ఢీకొని కూలిపోయినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 23మంది సైనికులు, ఆరుగురు సిబ్బంది ఉండగా.. వారందరూ మృతిచెందారని రష్యా రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. సాంకేతిక సమస్య కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమిక అంచనా. విమానంపై దాడి జరిగింది అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపింది. ప్రమాదానికి గురైన ఆంటోనోవ్ ఎన్- 26 విమానాలను 1960 చివరలో ప్రవేశపెట్టారు. వీటని సైనిక అవసరాలతో పాటు సరుకు రవాణాకు ఉపయోగిస్తుంటారు. అయితే ఈ మోడల్‌కు చెందిన విమానాలు గత కొన్నేళ్లుగా ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇదే ఏడాది దక్షిణ సూడాన్‌లో జరిగిన ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు.

# ఒరా'కిల్' జాబ్స్!

మొదటిపేజీ తరువాయి..



చెందిన ఉద్యోగులే కావడం గమనార్హం. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటలకు వేలాది మంది ఉద్యోగులకు ఒకేసారి లేఆఫ్ మెయిల్స్ పంపించారు. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా వారి రోల్స్ అవసరం లేదని పేర్కొంటూ తొలగింపు ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 31నే వారి చివరి పనిది నంగా ప్రకటించడంతో పాటు, కంపెనీ ల్యాప్‌టాప్‌లు, సిస్టమ్‌ల యాక్సెస్‌ను వెంటనే నిలిపివేయడం ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ లేఆఫ్స్ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ఒరాకిల్ ఇండియాలో సుమారు 30,000 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, వారిలో గణనీయమైన శాతం ఈ కోతలకు గురైనట్లు సమాచారం. అమెరికా, కెనడాలో తొలగించిన ఉద్యోగుల్లో కూడా పెద్ద సంఖ్యలో భారతీయులే ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేనేజీరియల్ స్థాయిలో ఉన్న ఉద్యోగులే ఎక్కువగా ఈ వేటుకు గురైనట్లు సమాచారం. ఇది ఒక్క విడత మాత్రమేనని, మరిన్ని లేఆఫ్స్ అవకాశం ఉందన్న వార్తలు ఉద్యోగుల్లో ఆందోళన పెంచుతున్నాయి.

# రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు





**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** గ్రామీణాభివఅద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ పంచాయతీలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు' రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలను వరించాయి. వికారాబాద్ జిల్లా కోటేపల్లి మండలానికి చెందిన మోతుకుపల్లి 'గుడ్ గవర్నెన్స్' విభాగంలో జాతీయ అవార్డు దక్కించుకోగా, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండలం ఫసల్వాడి పంచాయతీ 'విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ' విభాగంలో అత్యుత్తమ పురస్కారాన్ని సాధించింది. జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీలకు ఈ గౌరవం దక్కడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన , మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న పటిష్టమైన చర్యలకు ఈ అవార్డులే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

ఈ బిల్లుకు ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. అమరావతి బిల్లుపై చర్చలో 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు పాల్గొన్నారు. చర్చ తర్వాత అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. అమరావతి రైతుల త్యాగం అపారమైందని పలువురు ఎంపిలు అన్నారు. లోక్‌సభలో ఎంపీ మాట్లాడుతూ.. రైతుల త్యాగం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రైతు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవితంతో సమానమన్నారు. తండ్రికి బిడ్డతో ఉండే అనుబంధం ఎలా ఉంటుందో రైతుకు భూమితో బంధం ఉంటుందని వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రైతులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి సుమారు 33 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. ఈ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది తెలిపారు. వైసీపీ నేతలు అమరావతిని తక్కువ చేసి మాట్లాడారని మండిపడ్డారు. అమరావతి అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సమయంలో వైసీపీ సభ్యులు వాక్‌అవుట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను అవమానించినట్లే పలువురు ఎంపిలు తెలిపారు.

### అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక



లోక్‌సభలో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు తెరపడిందన్నారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయని సోషల్ మీడియా ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం అన్నారు. ఈరోజు లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.

# రేషన్‌కార్డులు తొలగిస్తారా?

మొదటిపేజీ తరువాయి..



మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# జిఎస్టీ వసూళ్లలో 8,8శాతం వృద్ధి

## మార్చిలో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు




**హైదరాబాద్, నీలగిరివార్త :** దేశంలో జిఎస్టీ వసూళ్లు నెలనెలా భారీగా వసూలు అవుతున్నాయి. దీంతో కేంద్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ 8.8 శాతం వృద్ధితో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు జరిగాయి. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా వసూళ్లు ఈస్థాయిలో పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలను బట్టి తెలుస్తోంది. గతేడాది మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ.1.83 లక్షలు. దేశీయంగా విక్రయాల ద్వారా 5.8 శాతం వృద్ధితో రూ.1.46 లక్షల కోట్ల మేర జీఎస్టీ ఆదాయం సమకూరగా.. దిగుమతుల రూపంలో 17.8 శాతం వృద్ధితో రూ.53,861 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. రిఫండ్ల సర్దుబాటు అనంతరం నికరంగా జీఎస్టీ వసూళ్లు రూ.1.78 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి 8.3 శాతం వృద్ధితో జీఎస్టీ వసూళ్లు రూ.22.27 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది.

# మంత్రి పొంగులేటి అక్రమాలపై హౌజ్ కమిటీ కోరాం

మొదటిపేజీ తరువాయి..

పక్షాన మాట్లాడుతున్నావని కడియం శ్రీహరిని అడిగామన్నారు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అందరూ నన్ను టార్గెట్ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినందుకు తనను టార్గెట్ చేశారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన ఉద్యోగాలు అడిగినందుకు టార్గెట్ చేస్తున్నావా అని ప్రశ్నించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదని ప్రశ్నిస్తే టార్గెట్ చేస్తున్నావా అని నిలదీశారు. ప్రజల కోసం పోరాడుతున్నందుకే తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎథిక్స్ కమిటీకి కాంగ్రెస్ నేతల తిట్లు కనిపించవా అని ప్రశ్నించారు. దానం తిట్లు ఎథిక్స్ కమిటీకి రావా అని అడిగారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు మాట్లాడిన బూతులు అందరూ చూశారని తెలిపారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌లో ఉంటే కేసీఆర్, హరీశ్‌రావును ఎందుకు విమర్శించారని ప్రశ్నించారు. హామీలపై మేం ప్రశ్నిస్తే మమ్మల్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని బయటపెడితే ప్రభుత్వం స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్ మండిపడ్డారు. మైనింగ్‌పై జరుగుతున్న అవినీతిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సభాసంఘం వేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు.

# హైదరాబాద్‌లో కుళ్లిన మాంసం!

మొదటిపేజీ తరువాయి..



వెనుక అఫ్రోజ్ అనే వ్యక్తి కీలక సూత్ర దారిగా వ్యవహరిస్తున్నట్టు పోలీ సులు గుర్తించారు. నిందితుడు జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి చనిపోయిన మేకలను తక్కువ ధరకు తెప్పించి, ఇక్కడ నిల్వ చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కుళ్లిన మాంసాన్ని నగరంలోని వివిధ హోటళ్లు, బిర్యానీ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు అఫ్రోజ్‌తో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఈ ఘటనలో సదరు గోదాములను సీజ్ చేసిన అధికారులు.. నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నగరంలో వరుసగా బయటపడుతున్న ఇలాంటి కల్తీ దందాల పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బయట ఆహారం తినేటప్పుడు, మాంసం కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# కొండగట్టు ఆలయంలో అపశృతి

## చలువ పందిళ్లు కూలి 15మందికి గాయాలు



**జగిత్యాల, నీలగిరివార్త :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజన్న ఆలయంలో అపశ్రుతి నెలకొంది. ఆలయం వద్ద వేసిన చలువ పందిరి కూలి 15 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకంగా ఏర్పాట్లు చేయడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపిస్తున్నారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హనుమాన్ మాల విరమణ కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు కూడా వేశారు. ఈ క్రమంలో నాసిరకంగా వేయడంతో చలువ పందిరి కూలిపోయిందని భక్తులు ఆరోపిస్తున్నారు.

# దోచుకోవడానికే అమరావతి ప్లాన్

మొదటిపేజీ తరువాయి..



చంద్రబాబు ప్రభుత్వం ఈ తీర్మానాల పేరుతో ఎందుకు డ్రామాలు ఆడుతోందని జగన్ ప్రశ్నించారు. అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ పలు ఆసక్తికరమైన ప్రశ్నలు సంధించారు. గతంలో 50 వేల ఎకరాల్లో మౌలిక సదుపాయాలకు లక్ష కోట్లు అవుతుందని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు అదనంగా మరో 50 వేల ఎకరాలు ఎందుకు అడుగుతున్నారని నిలదీశారు. చదరపు అడుగుకు రూ. 11 వేల నుండి రూ.14వేల వరకు ఖర్చు అవుతుందని చెప్పడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఏ స్కాములు లేకపోతే అంత ఖర్చు ఎందుకు అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఐదున్నర గంటల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇలాంటి కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా కేవలం తనను, వైసీపీని దూషించడానికే సభను వాడుకున్నారని మండిపడ్డారు. ఒకవైపు అసెంబ్లీని పిలిచిన ప్రభుత్వం, అదే చట్టసభలో భాగమైన కౌన్సిల్‌ను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. కౌన్సిల్‌లో చంద్రబాబు అవినీతిని సభ్యులు కడిగిపారేస్తారనే భయంతోనే బాబు ఈ నిర్ణయం తీసుకున్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో ఎవరూ రాజధానిని మార్చకుండా చట్టం తెస్తామన్న చంద్రబాబు వ్యాఖ్యలపై జగన్ స్పందిస్తూ.. అసెంబ్లీలో చట్టసవరణలు చేసే అధికారం సభకు ఉంటుందన్న విషయం బాబుకు తెలియదా అని ప్రశ్నించారు. తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికే చంద్రబాబు ఇటువంటి విన్యాసాలు చేస్తున్నారని, ఆయన అసలు రంగు ప్రజలందరికీ తెలుసని జగన్ స్పష్టం చేశారు. అమరావతి విషయంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తప్పుబడుతూ జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం రాజధాని అమరావతిపై మరోసారి అక్కసు వెళ్లగక్కారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతిపై కీలక చర్చ జరిగే సమయంలో తాడేపల్లి ప్యాలెస్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మావిగన్ ప్లాన్-బి అంటూ ఏపీ రాజధానిపై మరోసారి జగన్ గందరగోళ ప్రకటన చేశారు. ఏపీ కోసం ప్రాక్టికల్‌గా ఆలోచించే వారికి మాత్రమే తాను చెప్పేది అర్థమవుతుందని అన్నారు. ప్లాన్-బి ప్రకారం విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాలను కలిపి రాజధాని చేయాలని జగన్ అన్నారు. దీనికి మావిగన్ అని పేరు పెట్టాలన్నారు. అమరావతికి పెట్టే రూ.2 లక్షల కోట్లలో 10 శాతం పెడితే మావిగన్ భవిష్యత్తులో మంచి నగరం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు వైసీపీ అధినేత. రాష్ట్ర రాజధాని అనేది పూర్తిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశమని చెప్పుకొచ్చారు.

# మృత్యువులా దూసుకొచ్చిన కారు.. యువకుడు మృతి

**ఖమ్మం, నీలగిరివార్త :** జిల్లాలో విషాదం నెలకొంది. ఎంగేజ్‌మెంట్ చేసుకోవాల్సిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మద్దులపల్లి స్టేజ్ వద్ద ఉన్న కిరాణషాపుకు వెళ్లి తిరిగి రోడ్డు దాటుతుండగా కారు ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే.. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన గొడ్డుగొర్ల ప్రసాద్(28) పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవలే అతనికి వివాహం కూడా నిశ్చయమైంది. గురువారం నాడు నిశ్చితార్థం కావాల్సి ఉంది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో మద్దులపల్లి స్టేజ్ వద్ద ఉన్న కిరాణ షాపునకు ప్రసాద్ వెళ్లాడు. తిరిగి ఇంటికొచ్చేప్పుడు రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ఓ కారు ప్రసాద్‌ను ఢీకొట్టింది. తలకు తీవ్రగాయాలు కావడంతో ప్రసాద్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రసాద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, రేపు నిశ్చితార్థం చేసుకోవాల్సిన యువకుడు.. ఇలా పాడే ఎక్కడంతో మద్దులపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# ఎండిపోతున్న జూరాల ప్రాజెక్ట్

మొదటిపేజీ తరువాయి..

చర్యలు చేపట్టింది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో ఫోన్‌లో మాట్లాడి, జూరాలకు కనీసం 5 టీఎంసీల నీటిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫోన్ సంప్రదింపులకే పరిమితం కాకుండా, ఈ సమస్య పరిష్కారం కోసం పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు , ఎమ్మెల్యేల బృందం మరో వారం రోజుల్లో బెంగళూరు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నేరుగా కలవాలని నిర్ణయించుకుంది. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేస్తేనే ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY

03

గురువారం

02 - ఏప్రిల్ - 2026

# తెలంగాణ జాతిపితగా గద్దర్ పేరు ప్రకటించాలి

ఈ సందర్భంగా గద్దర్ ను ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా గుర్తించాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం చేసింది. అనంతరం మాట్లాడిన కంచె ఐలయ్య గద్దర్ ను జాతిపితగా గుర్తించాలని ముందు నుంచి ప్రతిపాదిస్తున్నానని చెప్పారు. గద్దర్ పేరుతో సినిమా అవార్డులు ప్రకటించడం వెనుక చాలా చర్చలు జరిగాయన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని గద్దర్ మళ్లీ తెరమీదకు తెస్తున్నాడనే ఆయనపై కాల్పులు జరిపారని చెప్పారు. ఐలయ్య, కడుపులో బుల్లెట్లు పెట్టుకుని గద్దర్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిరిగే పాటలు రాసింది, పాడించింది గద్దరేనని చెప్పారు. కొందరు నేతలు తెలంగాణ జాతిపితగా తామేనని ప్రకటించుకుంటున్నారని విమర్శించారు ఐలయ్య. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న గద్దర్ పదవుల కోసం ఏనాడు పాకులాడలేదన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత పదవులు ఆశించకుండా అధికారానికి దూరంగా ఉన్నారని అన్నారు. గద్దర్ పక్షాలు ఉన్నాయని, ఒక్కటి విప్లవపక్షం రెండోది తెలంగాణ ఉద్యమ పక్షం అని చెప్పారు. ఫాదర్ ఆఫ్ తెలంగాణగా గద్దర్ కు అన్ని అర్హతలు ఉన్నాయని చెప్పారు ఐలయ్య.

# బైక్ కొనివ్వలేదని మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య





## ఘటనా స్థలంలోనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసిన షాద్‌నగర్ పోలీసులు

**నీలగిరి వార్త ప్రతినిధి**

షాద్‌నగర్, ఏప్రిల్ 01, 2026:షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిషన్ నగర్ గ్రామంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. బైక్ మరియు మొబైల్ ఫోన్ కొనివ్వలేదనే మనస్తాపంతో ఎల్లంపల్లి పవన్ (25) అనే యువకుడు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

**సంఘటన వివరాలు:**

కిషన్ నగర్ గ్రామానికి చెందిన ఎల్లంపల్లి జంగయ్య కుమారుడు పవన్ వృత్తిరీత్యా ప్లంబర్‌గా పనిచేసేవాడు. గత కొంతకాలంగా తనకు బైక్ మరియు కొత్త ఫోన్ కావాలని పవన్ ఇంట్లో పట్టుబట్టేవాడు. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతగా లేకపోవడంతో తల్లిదండ్రులు వాటిని ఇప్పించలేకపోయారు. గత రాత్రి (మార్చి 31) సుమారు 10 గంటల సమయంలో పవన్ తన తల్లి నర్సమ్మతో తనకు బైక్ కొనివ్వాలని లేదా రూ. 40,000 ఇవ్వాలని గొడవపడ్డాడు. ప్రస్తుతం డబ్బులు లేవని, కొన్ని రోజులు ఆగాలని తల్లి చెప్పడంతో తీవ్ర మనస్తాపానికి గురైన పవన్, అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇల్లు వదిలి వెళ్ళిపోయాడు.

**మృతదేహం లభ్యం:**

ఈరోజు (ఏప్రిల్ 01) ఉదయం పవన్ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా, సాయంత్రం 4:30 గంటల సమయంలో గ్రామ శివారులోని బండ చెరువులో పవన్ మృతదేహం తేలుతూ కనిపించింది. షాద్‌నగర్ పెట్రోల్ మొబైల్-2 ద్వారా సమాచారం అందుకున్న ఎస్.ఐ.పి (రాత్రి) రామచందర్ వెంటనే సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఘటనా స్థలంలోనే ఎఫ్.ఐ.ఆర్ కేసు దర్యాప్తును వేగవంతం చేయడానికి మరియు చట్టపరమైన ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించడానికి, ఎస్.ఐ.పి రామచందర్ ఘటనా స్థలంలోనే ఫిర్యాదుదారుడైన తండ్రి జంగయ్య నుండి స్టేట్‌మెంట్ సేకరించి ఆన్-సైట్ ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని, కోరికలు తీరలేదన్న విరక్తితోనే పవన్ ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి స్పష్టం చేశారు.ప్రస్తుతం పోలీసులు ఈ ఘటనపై సెక్షన్ కింద కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


# నేడు జరిగే గ్రామ సభలను విజయవంతం చేయండి

-రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 01,నీలగిరి వార్త:**



ఏప్రిల్ 2 న గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే గ్రామ సభలను విజయం వంతం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, క్షేత్ర స్థాయిలో అభవృద్ధి ప్రణాళికలు రూపొందించ దానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాలిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తుందని మంత్రి పేర్కొన్నారు. గ్రామ స్థాయి అభివృద్ధి ప్రాధాన్యత గుర్తించడం ప్రజల భాగ్వామ్యాన్ని పెంచడం, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించడం, గ్రామ సభలు ప్రధాన ఉద్దేశమని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా చేయాలని, వచ్చే వర్షా కాలంలో ప్రకృతి రక్షణకై ప్రతీ ఒక్కరూ కృషి చేసేలా, గ్రామంలో త్రాగు నీటిశాశ్వత పరిష్కారం కోసం, స్టీల్ బ్యాంక్ వాడి ప్లాస్టిక్ వాడకుండా చూడాలని, అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకుని, గ్రామాల అభివృద్ధి కి తోడ్పడాలని, సర్పంచ్ ల అధ్యక్షతన జరిగే గ్రామ సభల్లో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, మహిళ లు, నాయకుల, యువత, కార్య కర్తలు అందరూ గ్రామ సభల్లో పాల్గొని ప్రభుత్వ పథకాల లబ్ధి దారులు తమ అనుభవాలు పంచుకోవాలని మంత్రి తెలిపారు.




# కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు..

## నిర్దోషిగా తేల్చడాన్ని సవాలు చేసిన ఈడీ

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో మరోసారి ఎదురు దెబ్బ తగిలింది. ఈడీ జారీ చేసిన సమన్లకు ఆయన హాజరుకా కపోవ డంతో దాఖలైన కేసుల్లో ట్రయల్ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటిం చడాన్ని సవాలు చేస్తూ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైకోర్టును ఆశ్రయించింది.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కీలక అడుగు






## బాదురుపల్లి--దూలపల్లి ఫారెస్ట్ రోడ్డును పనులను పరిశీలించిన కొలన్ హన్మంత్ రెడ్డి

## ప్రజా శ్రేయస్సు, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహదురుపల్లి నుంచి దూలపల్లి వరకు ఉన్న ఫారెస్ట్ రోడ్డును నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను ప్రారంభించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు అభివృద్ధి పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడతామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గౌరీష్, మాజీ సర్పంచ్ మైసగిరి శ్రీనివాస్, మన్నె రాజు (చైర్మన్, ఫిషరీస్ -- మేడ్చల్ జిల్లా), మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కో-ఆప్షన్ మెంబర్ సయ్యద్ రషీర్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ప్రసన్న కుమార్, కుమార్ యాదవ్, సాదు యాదవ్, వేణు, దుద్దు రాహుల్, శివకుమార్ గౌడ్, ప్రశాంత్ కుమార్ గౌడ్, సాయి కుమార్ యాదవ్, పండరీరావు, నరేందర్ (రాజు), మోహన్, మల్లేష్,

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు

అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు తెలుపుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అమరావతి చట్టబద్ధతపై లోక్ సభలో చర్చ జరిగింది. లోక్ సభలో కేంద్ర హోంశాఖ బిల్లును ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ ఏర్పడిందని ఆయన అన్నారు. కేంద్రంలోని కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో 1969లో కాంగ్రెస్ పార్టీ 369 మంది ఉద్యమకారులను కాల్చి చంపిందని ఆరోపించారు. జై తెలంగాణ అన్నందుకు విద్యార్థులను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని మండిపడ్డారు. చివరి దశ తెలంగాణ ఉద్యమంలో కూడా 1200 మంది విద్యార్థులు ఆత్మార్పణ చేసుకున్నారని గుర్తు చేశారు. విభజన జరిగి పదేళ్లు దాటినా అమరావతిని రాజధానిగా చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ బీజేపీ తరపున అమరావతి చట్టబద్ధత బిల్లుకు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు.

# నా జీవితంలో చంద్రబాబు లాంటి మనిషిని చూడలే

వింజమూరులో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. 'అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరుగుతోందని... ఆమోదం పొంది గురువారంరాజ్యసభకు వెళుతుందని సీఎం తెలిపారు. ఒకటో తేదీ వస్తే పేదలే గుర్తొస్తారని.. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 63 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఫించన్లను మొక్కుబడిగా ఇవ్వడం లేదని... గౌరవంగా ఇంటి వద్దే ఇచ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు, తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. స్త్రీశక్తి సూపర్ సక్సెస్ అయిందని.. ఆడబిడ్డలు దర్జాగా ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి వెళుతున్నారని తెలిపారు. 'మా ఆడబిడ్డల కోసం దీపం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పీఎంజీ కనెక్షన్ తీసుకున్నా.. ఏడాదికి రూ.2,465లు సబ్సిడీ ఇస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉదయగిరికి కూడా నీరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'నాపై కోపంతో పోలవరం ప్రాజెక్ట్‌ను గోదావరిలో కలిపేశారు. గోదావరి పుష్కరాల లోపు పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరంతో ఉదయగిరి ప్రాంతానికి నీటి కొరత ఉండదు' అని అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెరగడం లేదని.. అందుకే ఖ4 ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన కూటమి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో కూటమి నాయకులు బుధవారం ఉదయం నుండి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. పంగిడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు సకాలంలోపెన్షన్లు అందేలా చేస్తున్నారని ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం గ్రామంలోయన్ ఆర్ జి ఎస్ రు.50 లక్షలనిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలోకొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జడ్పీహెచ్ స్కూల్ కో ఆప్షన్ సభ్యులు జొన్న బాలకృష్ణ జనసేన నాయకులు పెరుగు శివ వాసిరెడ్డి వెంకటేష్ మడిచర్ల నాగరాజు గంగుల దుర్గాప్రసాద్ గోపిశెట్టి సత్యనారాయణ వేమన రాముడు కప్పిరి ఏసు కపిరి పెద్ద వెంకన్న కొత్త పెల్లి పోసుబాబు కూటమి నాయకులు పాల్గొన్నారు





# జగన్ సీఎం కావడమే అందరి సంకల్పం తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి సంక్షేమ ప్రదాతగా.. ఇతర రాష్ట్రాలకు ఒక మోడల్ గా.. ఆంధ్ర రాష్ట్ర అభ్యున్నతికి కృషి చేసి, దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు అణువణువు పని చేసి జనహృదయ నేతగా పేరు తెచ్చుకున్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావడమే తమ అందరి సంకల్పమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ అన్నారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాలని ఇటీవల శ్రీరామ నవమికి భద్రాచలంలో ప్రత్యేక పూజలు చేయించి అక్కడి నుంచి తీసుకువచ్చిన శ్రీరామ పట్టాభిషేకం చిత్రపటాన్ని తమ అభిమాన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి జ్ఞాపికగా అందించారు రాష్ట్ర కార్యదర్శి నియామకం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, తనకు ఇచ్చిన బాధ్యతలతో పార్టీ గౌరవాన్ని మరింత పెంచి, పార్టీ పటిష్టతను ఇనుమడింపజేసే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి తోటరామకృష్ణ తెలిపారు. తోట రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల కొనుగోలు శక్తిని పెంచే విధంగా వారి సామాజిక అభివృద్ధికి కృషి చేసి రాష్ట్రాన్ని ఒక మోడల్ గా తీర్చిదిద్దిన జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయినప్పుడే ఈ రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందని, అవినీతి రహిత, దోపిడీ రహిత సమాజానికి కృషి చేస్తూ అన్ని రంగాల ప్రజల అభివృద్ధికి ప్రధానంగా పని చేసిన జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావడం తథ్యం అని, ఆ దిశగా ప్రజల్లో మమేకమై తామంతా పని చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుత అధికార పక్షం ఇచ్చిన హామీలు ఏ విధంగానూ అమలు కాలేదని ప్రజలు ఇప్పటికే గుర్తించి, జగనన్నను వదులు కావడం వల్ల నష్టపోయామనే ఆలోచనలో పడ్డారని చెప్పారు. సామాన్యులు అందుకోలేని అతి ఖరీదైన, అత్యాధునిక వైద్యాన్ని సైతం 25 లక్షల వరకు ప్రభుత్వమే భరించే విధంగా సదుపాయాన్ని ఏర్పాటు చేసి ఆరోగ్య



ప్రదాతగా సామాన్య ప్రజలకు భరోసా ఇచ్చిన జగన్ ముఖ్యమంత్రి అయినప్పుడే తమకు ఆరోగ్య భద్రత లభిస్తుందని ప్రజలు ఇప్పటికే గుర్తించారన్నారు. వేలకోట్ల ఆరోగ్య సేవల బకాయిలను పేరుకుపోయేలా చేసిన కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఈ సందర్భంగా తోట రామకృష్ణ దుయ్యబట్టారు. తోట రామకృష్ణ, రాజమండ్రి పార్లమెంటరీ జిల్లా పరిశీలకులు, మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు.

# కార్మిక చట్టాలు అమలు కోసం రాజీలేని పోరాటాలకు సిద్ధం సిఐటియు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు కార్మికులకు ఎటువంటి ప్రయోజనం లేని కార్మికులకు పూర్తిగా నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి ఏకపక్షంగా అమలు చేస్తున్న తరుణంలో ఏప్రిల్ ఒకటో తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు బ్లాక్ డే గా నిర్వహించాలని ఇచ్చిన పిలుపుమేరకు కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం వద్ద, బస్టాండ్ సెంటర్లో, కోరమాండల్ రైల్వే స్లీపర్ కంపెనీ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లేకార్డ్ లుప్రదర్శిస్తూ కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర బాబు మాట్లాడుతూ తక్షణం కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని 29 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చడం కోసం 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచారని ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ లు పనిచేస్తున్న కార్మికులపై భారాన్ని పెంచి నిరుద్యోగ సమస్యలను పెంచుతుందన్నారు కార్మిక హక్కులను నిరాకరించే లేబర్ కోడ్ లు రద్దయ్యేవరకు





పోరాటం ఆగదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కన్వీనర్ భీరా రవి,ఎం.హరిబాబు,భూపతి రవీందర్రావు నాయకత్వం వహించారు కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థుల 55 వ వర్ధంతి వేడుకలు

**మంత్రాలయం, ఏప్రిల్ 1 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థుల 55 వ వర్ధంతి వేడుకలు శ్రీ మఠం లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మఠంలో పలు ధార్మిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం శ్రీ మఠం పీఠాధిపతులకు ఎస్ జిఎస్ విద్యాపీఠం విద్యార్థులు తైల అభ్యంగన, హారతి నిర్వహించారు. శ్రీ మఠం సిబ్బంది గురువందన, పుష్పవృష్టిని పూజలు చేశారు. అనంతరం శ్రీ సుజయీంద్ర ఆరోగ్యశాలలో శ్రీ మఠం పీఠాధిపతులు వర్ధంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాన్ని ప్రారంభించి, సందర్శించారు. అనంతరం భక్తులకు మొక్కలు పంపిణీ చేసి భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# బిజెపి మన ఊరు – మన జెండా కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు బిజెపి కార్యాలయంలో కొవ్వూరు నియోజకవర్గం నాయకులు బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. బిజెపి ప్రతిష్టాత్మకంగా చేయబోతున్న మన ఊరు – మన జెండా కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈనెల 6 తేదీన బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. గ్రామాలలో పట్టణంలో బిజెపి జెండా స్తూపాలను ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరణలు ఎక్కువ సంఖ్యలో చేయాలని నిర్ణయించడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ, పిల్లలమర్రి మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బోడపాటి ముత్యాలరావు, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తాడిమళ్ల విజయవాణి, కొవ్వూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షురాలు దేగల సునీత, చాగల్లు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు తాళ్లూరి వర ప్రసాద్, కొవ్వూరు పట్టణ కన్వీనర్ తురగా విజయ భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నమని విజయ భాస్కర్, చెరుకూరి సాయి రామక్రిష్ణరాజు, మన్నే శ్రీనివాస్, నక్కా వెంకటేశ్వరరావు.. తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఆరికిరేవుల గ్రామంలో టిడిపి నాయకులు బుధవారం ఉదయం నుండి పెన్షన్ పంపిణీ చేశారు. ఆరికిరేవుల గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు లబ్ధిదారులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు సకాలంలోపెన్షన్లు అందేలా చేస్తున్నారని ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరికరేవుల సొసైటీ అధ్యక్షులు చావా శ్రీనివాస్ గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు మద్దుకూరి సత్యనారాయణ బూత్ ఇంచార్జ్ మరిశెట్టి శీను, అల్లు శీను పాల్గొన్నారు.



# ఐ.పంగిడిలో ఉపాధి హామీ పనులు ప్రారంభం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామ కూటమి నాయకులు బుధవారంప్రారంభించారు. ఉపాధి హామీ కార్మికులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ నాగర్జున తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఎంసీ డైరెక్టర్ మరియు కొవ్వూరు నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు జడ్పీహెచ్ స్కూల్ కో ఆప్షన్ సభ్యులు జొన్న బాలకృష్ణ జనసేన నాయకులు మరియు ఏఎంసి డైరెక్టర్ కొప్పాక విజయ్ కుమార్ పెరుగు శివ వాసిరెడ్డి వెంకటేష్ మడిచర్ల నాగరాజు సర్పంచ్ గోసాల నాగర్జున ఫీల్డ్ ఆఫీసర్ ఎం సుబ్బారావు మరియు పథకం ద్వారా పని చేసే ప్రజలు మరియు కూటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆర్డీవో ని కలిసిన బిజెపి నాయకులు

**కొవ్వును నీలగిరి వార్త ప్రతినిధి**


కొవ్వూరుతూర్పుగోదావరి బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర కొవ్వూరు అసెంబ్లీ బిజెపి నాయకులతో కలిసి వెళ్లి కొవ్వూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కె.ఆనందరావు ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్డీవో ఆనందరావు తో బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ.. ప్రజా సేవలను వేగవంతం చేయాలని, గోదావరి పుష్కరాలు సందర్భంగా కొవ్వూరు రెవిన్యూ డివిజన్ సమగ్రాభివృద్ధి సాధనలో తనదైన ముద్ర వేయాలని ఆర్డిఓ ని పిక్కి నాగేంద్ర కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్నివేళలా సంప్రదించవచ్చునని, తన అధికారం ప్రజాసేవ చేయడం కోసమేనని ఆర్డీవో తెలియజేయడం మమ్మల్ని ఆకట్టుకుందని పిక్కి నాగేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోడపాటి ముత్యాలరావు, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తాడిమళ్ల విజయవాణి, సీనియర్ నాయకులు పిల్లలమర్రి మురళీకృష్ణ, కొవ్వూరు మండలం అధ్యక్షులు దేగల సునీత, చాగల్లు మండలం అధ్యక్షులు తాళ్లూరి వర ప్రసాద్, కొవ్వూరు పట్టణ కన్వీనర్ తురగా విజయ భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు చెరుకూరి సాయి రామక్రిష్ణరాజు, మన్నే శ్రీనివాస్, గన్నమని విజయ భాస్కర్, నక్కా వెంకటేశ్వరరావు, నాయకులు బెల్లపుకొండ మణికంఠ, దేగల రాంబాబు.. తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదలకు వరం.. టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం,ఏప్రిల్ 1 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి బుధవారం రోజున నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందన్నారు. వృద్ధులు,వికలాంగులు, వితంతవులకు మరియు అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవ ప్రదమైన జీవితం అందించాలనే సంకల్పంతో ఎన్టీఆర్ భరోసా వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం, ప్రతి ఇంటికి ఆర్థిక భద్రత కల్పించడం చంద్రబాబు నాయుడు దూరదృష్టి పరిపాలనకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి మరియు సంక్షేమం రెండు చక్రాలపై ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కార్మిక చట్టాలు రవి,ఎం. హరిబాబు,భూపతి రవీందర్రావు నాయకత్వం వహించారు కార్మికులు పాల్గొన్నారు. రికార్డ్ ధర పలికిన మంత్రాలయం రోజువారి సంత మార్కెట్ బహిరంగ వేలం



# పాట 2.70 రూ దక్కించుకున్న రాంపోగు సల్మాన్

**మంత్రాలయం,ఏప్రిల్ 1 నీలగిరి వార్త**



మంత్రాలయం మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ మంత్రాలయం గురు వారం సంత , రోజువారి సంత 2026 -27 సంవత్సరానికి సంబంధించి సర్పంచ్ టి. భీమయ్య ఆధ్వర్యంలో మంగళవారం బహిరంగ వేలంపాట నిర్వహించినట్లు పంచాయతీ ఈవో ఉపేందర్ రెడ్డి తెలిపారు ఈ వేలం పాటలో రోజువారి సంతను 2.70 లక్షకు మంత్రాలయం గ్రామానికి చెందిన రాంపోగు సాల్మన్ రికార్డు ధర సృష్టించారు. వారాంతపు సంతను 1.26 లక్షలకు, అదే గ్రామానికి చెందిన ఎం. నరసయ్య వేలం పాటలో దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ సొమ్మును పంచాయతి అభివృద్ధి తో పాటు సంతలను సమస్యలను పరిష్కారానికి ఖర్చు చేస్తున్నట్లు మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి తెలిపారు.

# దండేపల్లిలో ఇందిరమ్మ ఘనంగా గృహ ప్రవేశం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా చిర్ర మౌనిక--నాగరాజు దంపతుల కొత్త గృహప్రవేశం కార్యక్రమం ప్రత్యేకంగా జరిగింది లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అలాగే గ్రామ సర్పంచ్ గొలిపెల్లి సంపత్ తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిర్ర రాజయ్య, పప్పుల గంగాధర్, పొలాటి రాజేశ్వర్ రావు, కట్కూరి శ్రీలత శ్రీనివాస్, గోళ్లేనా రాధికా ఎల్లయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు ఇళ్ల నిర్మాణంలో బిల్లులు సకాలంలో అందించడంలో ఇందిరమ్మ కమిటీతో పాటు పంచాయతీ కార్యదర్శి కూడా సహకరించినందుకు వారు అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొలిపెల్లి సంపత్, కమిటీ సభ్యులు పాల్గొని, ఇళ్ల నిర్మాణాన్ని సమయానికి పూర్తి చేసి గృహప్రవేశం నిర్వహించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు



# గొల్లగూడ గ్రామంలో సిసి రోడ్ల పనులు చేపట్టిన గ్రామ సర్పంచ్. కవిత శేఖర్

## ఉప సర్పంచ్ మహేందర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**





గొల్లగూడ గ్రామంలో పట్నం ప్రహ్లాదు ఇంటి నుండి గోపాల్ ఇంటి వరకు ఎన్ఆర్ఈజీఎస్ ఎంపీ 10 లక్షల నిధులతో గ్రామంలో రోడ్డు వేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ కవిత శేఖర్ అన్నారు. అదేవిధంగా గ్రామంలో పలు సంక్షేమ పథకాలను తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం గ్రామపంచాయతీ నాలుగు షెడ్ల టెండర్ ఘన విజయం

**గ్రామాభివృద్ధికి మరో ముందడుగు**

**గ్రామ సర్పంచ్ భాషవోయిన నీల కొమురయ్య**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నాలుగు షెడ్లను లీజుకు ఇవ్వడానికి టెండర్ ప్రక్రియను గ్రామపంచాయతీ సర్పంచ్ భాషవోయిన నీల కొమురయ్య దూరదృష్టి సమర్థవంతమైన నాయకత్వం పారదర్శక విధానంతో మార్చి 31, 2026న ఉదయం 10:00 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ టెండర్ ప్రక్రియకు విశేష స్పందన లభించగా మొత్తం 8 మంది అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు గ్రామపంచాయతీ నిర్ణయించిన ప్రారంభ ధర రూ. 2,200 కాగా టెండర్‌లో పాల్గొన్న అభ్యర్థులు పోటీగా ధరలను పెంచుతూ చివరకు రూ. 2,700కు ధర పలికారు దీంతో తుది నిర్ణయంగా ప్రతి షెడ్డు నెలసరి అద్దె రూ. 2,700గా ఖరారు చేస్తూ టెండర్ ప్రక్రియను పూర్తి చేశారు ఈ టెండర్లలో బచ్చు రాజు, మొలుగూరి ప్రశాంత్, పులింటి సంపత్, వొల్లల రజితలు అత్యధిక ధర పలికి నాలుగు షెడ్ల టెండర్‌ను సొంతం చేసుకున్నారు టెండర్ నిబంధనల ప్రకారం డిపాజిట్‌గా రూ. 5,000 మరియు రసీదు ఖర్చుగా రూ. 1,000 చెల్లించాల్సి ఉండగా ప్రతి నెల గ్రామపంచాయతీకి రూ. 2,700 చొప్పున అద్దె చెల్లించాల్సి ఉంటుంది ఎంపికైన వారు వెంటనే కొంత మొత్తాన్ని చెల్లించి మిగిలిన మొత్తాన్ని నిర్ణయించిన గడువులో చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు ఒక సంవత్సరం కాలపరిమితితో అమల్లో ఉండే ఈ లీజుల ద్వారా గ్రామపంచాయతీకి స్థిరమైన ఆదాయం లభించడమే కాకుండా గ్రామ అభివృద్ధి



కార్యక్రమాలకు మరింత బలం చేకూరుతుందని అధికారులు తెలిపారు గ్రామాభివృద్ధి పట్ల అంకితభావంతో పారదర్శకంగా టెండర్ ప్రక్రియను నిర్వహించిన సర్పంచ్ భాషవోయిన నీల కొమురయ్య నాయకత్వాన్ని గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు చివరిగా సర్పంచ్ భాషవోయిన నీల కొమురయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడం పరిశుభ్రత ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి ఎస్ స్వప్న ఉపసర్పంచ్ మేకల బాబు వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని టెండర్ ప్రక్రియను విజయవంతం చేశారు

# ఎల్కతుర్తి గ్రామ శివారు ఇంట్లో దొంగతనం - రూ.95 వేల ఆస్తి అపహరణ





**ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి గ్రామ శివారులో గల ఒక ఇంటిలో దొంగతనం జరిగిన ఘటన వెలుగులోకి వచ్చింది గ్రామానికి చెందిన నరిగె సంధ్య (భర్త: రవి) ఇంట్లో ఈ ఘటన చోటుచేసుకుంది మంగళవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాను తెరిచి అందులో ఉన్న బంగారం, వెండి మరియు నగదును దొంగిలించారు దొంగిలించబడిన వస్తువుల్లో సుమారు 9.4 గ్రాముల బంగారం (విలువ రూ. 54,000), 214.100 గ్రాముల వెండి (విలువ రూ. 21,000), నగదు రూ. 20,000 ఉన్నట్లు బాధితురాలు తెలిపారు. మొత్తం నష్టం సుమారు రూ. 95,000గా అంచనా వేస్తున్నారు సమాచారం అందుకున్న వెంటనే ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ బాధితురాలి ఇంటికి చేరుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు అక్కడికక్కడే ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి, క్లూస్ టీంను పిలిపించి విచారణ చేపట్టారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు

# కార్మిక హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి




**సిఐటియు ఏఐటీయూసీ**

**కార్మికుల హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్ ల అమలును. నిలిపివేయాలి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ లో ర్యాలీ**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కార్మిక హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు ఏఐటీయూసీ కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్. సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వం కార్మికులు పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాశి. కార్పొరేట్ సంస్థలకు. పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు కార్మికులను బానిసలుగా చేసే కుట్ర జరుగుతా ఉందని అందుకే 28 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు అత్యంత హానికరమైనటువంటి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని వీటిని రద్దు చేయాలని చాలా కాలం నుండి దేశంలో ఉన్నటువంటి కార్మికులు కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడం జరిగిందని అయినా కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు ఏమాత్రం చలనం లేకుండా లేబర్ కోడ్లను అమలు చేయడానికి పూనుకుందని 2026 ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తామని చెప్పినా ఐదు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతానికి ఈరోజు నుంచి అమలుకు వెనక్కి తగ్గడం జరిగిందని ఇప్పటికే దేశంలో కార్మిక వర్గం అత్యంత




దుర్భరమైనటువంటి పరిస్థితుల్లో ఉన్నారని కనీస పని గంటలు అమలు చేయక చేసిన పనికి కనీస వేతనం రాక. కార్మిక చట్టాలను అమలు చేయక కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు లేబర్ కోడ్లు. అమలు చేస్తే కార్మికులు యాజమాన్యాలతో సంప్రదింపుల హక్కును కోల్పోతారని ఇప్పటికే విద్య వైద్యం ఉపాధి నుండి ప్రభుత్వాలు పూర్తిగా తప్పుకొని. ప్రజల జీవించే హక్కును కాలరాస్తున్నారని . కేరళ రాష్ట్ర వామపక్ష ప్రభుత్వం అసెంబ్లీలో నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపడం జరిగిందని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపిని విమర్శిస్తూనే బిజెపి. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి సిద్ధమవుతుందని అన్నారు. కార్మికులకు అత్యంత ప్రమాదకరంగా మారిన లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో కార్మికులు కర్షకులు ఐక్యమై నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈ దేవదానం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి సిఐటియు. ఏఐటియుసి నాయకులు కే శీను మల్లారెడ్డి. శ్రీనివాస్ ఆంజనేయులు. మహేందర్ నర్సింహారెడ్డి వీరేష్. తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఖిల్లా బడిలో ముందస్తు బడిబాట కార్యక్రమం

డబ్బు మేళ తాళాలతో బడిబాట కార్యక్రమం ఘనంగా ప్రారంభించిన ఎంఈఓ మాతృనాయక్

బడిబాట కార్యక్రమానికి మంచి స్పందన

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను కొనసాగించాలి

దేవరకొండ ఖిల్లా ఎంపీపీఎస్ లో ఫ్రీ ప్రైమరీ స్కూల్

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రాథమిక విద్య పట్ల చిన్నారుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఐదు సంవత్సరాల చిన్నారులను పాఠశాలకు పంపించి పంపించాలని దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీపీఎస్ ఖిల్లా బడి ఆధ్వర్యంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి చిన్నారులను తమ పాఠశాలకు పంపించాలని పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ స్కూల్ సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు . పాఠశాలలో విద్యార్థులు చేరినప్పటి నుండి యూనిఫారాలు , పుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకొని విద్యను కొనసాగించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గీతారెడ్డి, వార్డు కౌన్సిలర్ గుండాల పద్మ అంజయ్య యాదవ్ ఉపాధ్యాయినీలు సరోజ, మమత, సద్గుణ ,వనం పద్మ, ఆయమ్మ భూష రాజు కోటమ్మ, మిడ్ డే మీల్స్ నిర్వాహకురాలు మునిని పార్వతమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆకలితో అడిగిన అన్నం శిక్షగా మారడం ఎంతో బాధాకరం : బీసీ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్

అలాగే సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేసిన మహిళా సంఘం కార్యదర్శి బంటు కవిత, ఎస్సీ మహిళా సంఘం అధ్యక్షురాలు చిత్రం ఉమా

**నీలగిరి వార్త/ ఏప్రిల్ 1 / నల్గొండ జిల్లా ప్రతినిధి శంకర్**

మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల మండల బీసీ గురుకుల హాస్టల్ లో చోటుచేసుకునే ఘటన సమాజాన్ని ఎంతో కలచివేస్తుంది. ఆకలితో ఉన్న చిన్నారుల చేతులు మరో గిన్నె అన్నం కోసం ముందుకు సాగుతాది ప్రేమగా నింపాల్సిన సమయం కానీ అక్కడ ఆకలి అవమానంగా మారింది. రెండోసారి అన్నం అడిగినందుకు విద్యార్థులను దాదాపు గంట పాటు మోకాళ్లపై నిలబెట్టిన ఘటన వెల్లులో వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తుంది. పిల్లలు అన్నం అడగడం వారి సహజహా హక్కు అయితే హక్కును అవమానంగా మార్చడం మనిషి తనానికి మచ్చ అని పలు రావేదన చేస్తున్నారు. పిల్లలకు కేవలం శారీరక నొప్పి మాత్రమే కాదు మనసులో మిగిలిన గాయం కూడా అని బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పేర్కొన్నారు. బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఇలా రెండోసారి అన్నం అడిగినందుకు శిక్షించడం కాదు పేద పిల్లల ఆకలి బాధను అర్థం చేసుకోవాలని అన్నారు. పిల్లలను చిక్కిస్తున్న ఇలాంటి మహిళా ప్రిన్సిపాల్ ను వెంటనే విధులనుండి సస్పెండ్ చేయాలని బీసీ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్ పేర్కొన్నారు



# గీతంలో శ్రేష్ఠతకు ప్రోత్సాహం..

-ఏస్ అవార్డులు 2026 ప్రదానం

**పఠాన్చెరు, ఏప్రిల్ 01,నీలగిరి వార్త.:**

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం ప్రతిభను గౌరవించే లక్ష్యంతో "ఏస్ అవార్డులు--2026"ను ఘనంగా ప్రదానం చేసింది. విద్యార్థులలో శ్రేష్ఠతను పెంపొందిస్తూ వారి ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాలలో రాణించిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు. శ్రేష్ఠత, ఆవిష్కరణ, సృజనాత్మకత, నాయకత్వం, సామాజిక ప్రభావం వంటి విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందజేశారు. క్రీడా విభాగంలో ఉత్తమ అథ్లెట్ (పురుషులు, మహిళలు), ఈ సంవత్సరపు ఉత్తమ జట్టు (టీమ్ ఆఫ్ ది ఇయర్), వర్ధమాన క్రీడా ప్రతిభ, క్రీడా ప్రదర్శనలో శ్రేష్ఠత వంటి అవార్డులను అందించి క్రీడాకారులను ప్రోత్సహించారు. అలాగే, విద్యార్థి క్లబ్బులు ప్రత్యేక ఆసక్తి సమూహాలు వారి సృజనాత్మకత, సహకారం, క్యాంపస్ కార్యకలాపాల్లో చూపిన చురుకుదనానికి గుర్తింపుగా సత్కారం పొందాయి. ఈ చర్య ద్వారా విద్యార్థుల్లో సామాజిక భావనను మరింత బలపరిచారు. ఈ సందర్భంగా గీతం ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యతో పాటు సహ-పాఠ్య రంగాలలోనూ ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించగల నాయకులను తీర్చిదిద్దడం తమ లక్ష్యమని తెలిపారు. అవార్డు గ్రహీతల స్ఫూర్తిదాయక కథలు ఇతర విద్యార్థుల్లో కూడా ఆకాంక్ష, ప్రేరణలను పెంచాయి. కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ పాల్గొని విజేతలకు అవార్డులు అందజేశారు. స్టూడెంట్ లైఫ్ మేనేజర్ ఫిజా అహ్మద్, స్పోర్ట్స్ మేనేజర్ సూరజ్ వాడపల్లి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.




## దేవరకొండ లోని స్నేహ చికెన్ సెంటర్ అవుట్ లెట్స్ వద్ద ఉద్రిక్తత

**దేవరకొండ నీలగిరి వార్త**

రాష్ట్రవ్యాప్తంగా బంద్ కు పౌల్ట్రీ కంపెనీస్ అవుట్లెట్ దుకాణాలను సహకరించడం లేదని స్నేహ చికెన్ సెంటర్ తెరిచి తమ పొట్ట కొడుతున్నారని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా చికెన్ దుకాణాల బంద్ నిర్వహించారు. దీంతో బుధవారం ఉదయం నుండి పట్టణంలోని అన్ని చికెన్ దుకాణాలు బంద్ నిర్వహించి నిరసనను వ్యక్తం చేస్తూ పౌల్ట్రీ కంపెనీస్ తమకు కమీషన్ను అందించకుండా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ నిరసనలకు దిగడంతో సాయంత్రం స్నేహ చికెన్ సెంటర్ అవుట్ లెట్ వద్ద దుకాణం తెరిచి ఉండడంతో చికెన్ సెంటర్ యజమానులు అవుట్లెట్ దుకాణాన్ని బంద్ చేయించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అవుట్ లెట్ దుకాణ యజమానులు పోలీసులను ఆశ్రయించడంతో పోలీసుల చొరవతో దుకాణాన్ని తెరిపించి పూర్తి బందోబస్తు ఏర్పాటు చేశారు. చికెన్ దుకాణ యజమాలను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తీసుకెళ్లడం జరిగింది. చికెన్ దుకాణ యజమానులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బంద్ పిలుపు ఇవ్వడంతో దుకాణాలను బంద్ చేసి నిరసనలు వ్యక్తం చేస్తున్నామని మధ్యంతరంగా అవుట్లెట్ దుకాణాలు తెరిచి తమకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు .తాము ఐక్యంగా పోరాడుతామని తెలిపారు.



# రబీ (యాసంగి) 2025-26 ప్యాడీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలి

-సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, నీలగిరి వార్త.:**

జిల్లాలో రబీ (యాసంగి) 2025-26 సీజన్‌లో ప్యాడీ కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు కొనుగోలు కేంద్రాల్లో ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి సూచించారు.బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వరిధాన్యం సేకరణ, మద్దతు ధర అమలు అంశాలపై డీఆర్డీఓ, సహకార శాఖ, మెప్మా తదితర శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సారి జిల్లాలో ధాన్యం దిగుబడి గణనీయంగా పెరిగిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్రాల్లో రైతులకు అవసరమైన మంచినీటి సదుపాయం, టెంట్లు, బ్యానర్లు, ప్యాడీ క్లీనర్లు, రిజిస్టర్లు, టార్పాలిన్లు ఏర్పాటు చేయడంతో పాటు, కేంద్రం బార్డర్ వరకు స్పష్టంగా కనిపించేలా లైటింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి నష్టపోకుండా ఎత్తైన ప్రదేశాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేలా చూడాలని, రైతులు పండించిన పంటను కల్లాల్లో బాగా ఆరబెట్టిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేల రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా, రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా రైతులకు తెలియజేయాలని సూచించారు.ధాన్యాన్ని బాగా తూర్పారబెట్టిన తరువాత మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించేలా చూడాలని, రైతులతో పూర్తి బాధ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కన్సెంట్ తీసుకోవాలని తెలిపారు.ఈ నెలలో ధాన్యం దిగుబడి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో మాయిశ్చర్ మీటర్లు, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రతిరోజూ ఉదయం ధాన్యాన్ని లారీల్లో లోడ్ చేసి మధ్యాహ్నం కల్లా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల సామర్థ్యాన్ని బట్టి కేటాయించిన ధాన్యం దిగుమతి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, స్టోరేజ్ సామర్థ్యాన్ని ముందుగానే సమీక్షించుకోవాలని, అవసరమైతే అదనపు నిల్వ స్థలాన్ని సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎక్కడైనా లోపాలు తలెత్తితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాలను ధృవీకరించడంలో నిర్లక్ష్యం వహిస్తే వ్యవసాయ శాఖ అధికారులపై కూడా తీవ్ర చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై అధికారి తనూజ, డియం సివిల్ సప్లై అధికారి గోపీకృష్ణ, ఎల్డియం హరిబాబు, మార్కెటింగ్ అధికారి నాగరాజు, అడిషనల్ డిఆర్డిఏ సుధీర్ బాబు, మెప్మా పిడి హన్మంత్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ఆర్యవైశ్యులు కలిసిమెలిసి పనిచేయాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట**

ఆర్యవైశ్యులు కలిసిమెలిసి పనిచేయాలని సమాజ సేవలో తమ వంతు పాత్రను పోషిస్తున్న ఆర్యవైశ్యులు కులంలోని పేదవారికి అండగా నిలబడాలని ఆర్యవైశ్య జిల్లా సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారు రాజా అన్నారు. ఆర్యవైశ్యులు నిర్వహించే ప్రతి కార్యక్రమం లో తన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బండారు రాజ పుట్టినరోజు సందర్భంగా స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు బండారు రాజా ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, ఆర్య వైశ్య సంఘం నాయకులు కలకోట లక్ష్మయ్య, బెలిదె శ్రీనివాసులు, రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, బిక్కుమళ్ల ఉపేందర్, గోపారపు రాజు, సుమన్ వెంకన్న, బొల్లం సురేష్, భోనగిరి విజయ్, యామా సంతోష్, వెంపటి శబరినాథ్, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, బచ్చు పురుషోత్తం, సోమ ప్రవీణ్, తెరటపల్లి సతీష్, శ్రీరంగం రాము, మహంకాళి సోమయ్య, గుడుగుంట్ల విద్యాసాగర్, ఇంకా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు



# కామారెడ్డిజిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, నీలగిరి వార్త.:**

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. ప్రజాధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# బార్ అసోసియేషన్ కి ఎల్లప్పుడూ నా సంపూర్ణ సహకారం ఉంటుంది





## -సిద్దిపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, నీలగిరి వార్త :

ఇటీవల ఎన్నికైన సిద్దిపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అభినందించారు. మంగళవారం రాత్రి నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గం, న్యాయవాదులు హరీష్ రావుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. నూతన అధ్యక్షున్ని, కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించారు. బార్ అసోసియేషన్ కి ఎల్లప్పుడూ తన సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు రమేష్ బాబు, ఉపాధ్యక్షులు అరుణ, ప్రధాన కార్యదర్శి సదానందం, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి లక్ష్మి నారాయణ, కార్యవర్గ సభ్యులు పూజ, కార్తీక్, ఫణి కిషోర్, రాజం, రాజేష్, రాములు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మోహన్ లాల్, జనార్దన్, గోవర్ధన్ రెడ్డి,పాల సాయిరాం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసమే ప్రజా ప్రభుత్వం





## ప్రజాభవన్లో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి..

మానకొండూర్ ప్రతినిధి, ఏప్రిల్ 01,నీలగిరి వార్త :

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎల్ఎండి కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్య తరగతి వర్గాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ పథకాల ద్వారా లక్షా నూటపదహారు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన కుటుంబాలకు ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. పేద ఆడ పడచులు పెళ్లిళ్లకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నదని ఆయన వివరించారు. ఈ పథకాలు పేదలకు ఎంతో లాభదాయకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తాహసిల్దార్ కర్ర శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పొన్నాల సంపత్, గొట్టిముక్కల సంపత్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పాలు రాము, రమేష్, నరేందర్ రెడ్డి, చింతల తిరుపతి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవీందర్ లక్ష్మారెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఎం జ్యోతి, ఆర్. రమేష్, జీపీఓ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ కి ఎల్లప్పుడూ నా సంపూర్ణ సహకారం ఉంటుంది





## -సిద్దిపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ మంత్రి హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, నీలగిరి వార్త

ఇటీవల ఎన్నికైన సిద్దిపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అభినందించారు. మంగళవారం రాత్రి నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గం, న్యాయవాదులు హరీష్ రావుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఆయన అభినందించారు. నూతన అధ్యక్షున్ని, కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించారు. బార్ అసోసియేషన్ కి ఎల్లప్పుడూ తన సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు రమేష్ బాబు, ఉపాధ్యక్షులు అరుణ, ప్రధాన కార్యదర్శి సదానందం, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి లక్ష్మి నారాయణ, కార్యవర్గ సభ్యులు పూజ, కార్తీక్, ఫణి కిషోర్, రాజం, రాజేష్, రాములు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మోహన్ లాల్, జనార్దన్, గోవర్ధన్ రెడ్డి,పాల సాయిరాం,

# రుద్రారంలో ఘనంగా హనుమాన్ జయంతి

## -దేవాలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

పటాన్చెరు, ఏప్రిల్ 01,నీలగిరి వార్త :





రుద్రారం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమానికి పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ హను మంతుడు భక్తి, శక్తి, వినయం, నిస్వార్థ సేవలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి మనిషికి ఆదర్శప్రాయమని అన్నారు. భక్తి భావాన్ని పెంపొందించడంలో దేవాలయాల పాత్ర కీలకమని తెలిపారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి పక్కన ఉన్న వీర హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాలను ధ్వంసం చేసిన నేపథ్యంలో ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత, కౌన్సిలర్ పాండు, మాజీ ఎంపీపీలు దేవానందం, గాయత్రి పాండు, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు రాజు, సంధ్య, లత, కిషోర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, నరసింహ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులపై పని భారాన్ని తగ్గించాలి

## -సిద్దిపేట జేఏసీ చైర్మెన్ నక్క మల్లేశం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, నీలగిరి వార్త

టీజీఎస్ఆర్టిసీ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సిద్దిపేట జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చినందుకు బుధవారం సిద్దిపేట డిపోలో నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్ డే పాటించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ఉద్దేశించి రాష్ట్ర జేఏసీ కన్వీనర్ ఎండీ మౌలానా మాట్లాడుతూ ఎంతో కష్టపడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ భారత కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తూ కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్ డే పాటించడం జరిగిందని, కార్మిక హక్కులను హరిస్తున్న లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కేంద్రం బలవంతంగా అమలు చేస్తున్న లేబర్ కోడ్లను రాష్ట్రప్రభుత్వం అమలు చేయమని ప్రకటించాలని, ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలను అనుమతించాలని, విద్యుత్ బస్సులు ప్రైవేట్ కాకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలని, కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని, తదితర డిమాండ్లపై నిరసిస్తూ ఈ నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలు అమలుకు రానున్న రోజుల్లో కార్మికులు తమ హక్కుల సాధనకై సమ్మె చేయడానికి సన్నద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సంస్థలో నెలకొన్న కార్మిక అశాంతిని తొలగించాలని సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సిద్దిపేట జేఏసీ చైర్మెన్ నక్క మల్లేశం, జేఏసీ నాయకులు ఎ రవీందర్, ఎ రాజేందర్, ఎన్ రాజయ్య, ఎన్ పరుశరాములు, హేమలత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని "బ్లాక్ డే" కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# అక్రమ ఇసుక దందాను మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

## -మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ హెచ్చరిక

ఉమ్మడి వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 01,నీలగిరి వార్త :

మొగుళ్లపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల వాగుల పరివాహక ప్రాంతాల నుంచి అక్రమ ఇసుక దందాను కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ హెచ్చరించారు. బుధవారం మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ ముప్పు సురేష్ పోలీస్ సిబ్బందితో అప్రమత్తంగా వ్యవహరిస్తూ అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. అట్టి ట్రాక్టర్లను తనిఖీ చేయగా ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుక దందాను కొనసాగిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో, అభివృద్ధి కార్యక్రమాల పేరుతో, దేవుని గుళ్ల నిర్మాణాల పేరుతో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ ఒకచోట డంపింగ్ చేసి, రాత్రిళ్ళు పట్టణ ప్రాంతాలకు తరలించి సహజ సంపదను దోచుకుంటూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని, అలాంటి వారిపై కఠినంగా వ్యవహ రిస్తామని, ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై నిర్దాక్షిణ్యంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ ఇసుక దందాను చేసేవారి వివరాలను పోలీసులకు తెలిపితే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.



# అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటిన 'ఆదర్శ' పాఠశాల విద్యార్థులు

కొడిమ్యాల, ఏప్రిల్ 01, నీలగిరి వార్త

రంగోత్సవ్ సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ కళాత్మక పోటీల్లో ఆదర్శ పాఠశాల కొడిమ్యాలకి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన అరెల్లి శ్రీతేజ అంతర్జాతీయ పోటీలో డ్రాయింగ్ విభాగంలో రెండవ స్థానం పొంది క్రికెట్ కిట్, ట్రోఫీతో పాటు గెలుచుకొనగా, తృతీయ స్థానం పొందిన కార్టూన్ పోటీలో ఆకునూరి శ్రీశృతిక ట్రోపితో పాటు హెడ్ ఫోన్ గెలుచుకుంది. నలుగురు విద్యార్థులు మనీష, సుశాంత్, శ్రీనిధి, అశ్విని స్కెచింగ్, పింగర్ పెయింటింగ్, కలరింగ్ పోటీల్లో ఆర్ట్ మాస్ట్రో అవార్డులు గెలుపొందారు. ఎనిమిది మంది విద్యార్థులు ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించగా, ముగ్గురు విద్యార్థులు కాంసొలేషన్ బహుమతులు పొందారు.వివిధ అంశాల్లో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ బి. లావణ్య అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించినందుకు పాఠశాల ప్రిన్సిపల్ కు, గైడ్ టీచర్ జి.వి. రమణకు ప్రత్యేక బహుమతులు లభించగా,పాఠశాల ఉపాధ్యాయుడు సత్యానందంకు ప్రశంస పత్రం లభించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పోటీల్లో అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు, అవార్డులు పతాకాలు గెలుచుకోవడం ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని బహుమతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య, గైడ్ టీచర్ జి.వి. రమణ, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, మహేందర్, సత్యానందం, ప్రణీత, తబస్సుమ్, పద్మప్రియ, భాగ్యలక్ష్మి, శిరీష, శరణ్య, ప్రమోద, రోహిణి, అరుణ, సుధారాణి, సౌజన్య, అంజలి విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ ఈ.ఎం.టీ. డే దినోత్సవం (ఎమర్జన్సీ మెడికల్ టెక్నీషియన్)

## శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజిరుద్దిన్

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 1, నీలగిరి వార్త న్యూస్:**



ఈఎంటి కళాధర్



పైలెట్ రాజా

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ ఆదేశానుసారం 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్24 గంటలు అహర్నిశలు కష్టపడుతూ ఘటన జరిగిన కొన్ని నిమిషాల వ్యవధిలో గర్భిణీ స్త్రీలకు రోడ్డు ప్రమాద బాధితులకు అనేక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నటువంటివారి నుండి సమాచారం అందిన వెంటనే ఘటన జరిగిన స్థలానికి చేరుకొని వారికి ప్రాథమిక చికిత్స అందిస్తూ గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తరలించడం జరుగుతుంది అత్యవసర సేవలు అందిస్తున్న 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ కి అందరికీ కూడా ఈ ఎం టీ డే శు భాకాంక్షలు తెలియ జేస్తూ అన్నపురెడ్డిపల్లి నూతన మండలం లో 2019 నుండి 108 సేవలు మండల ప్రజలతో పాటు పక్క మండలాలకు కూడాసేవలు అందిస్తు మండలానికి ఆపద్బాంధవుల్ల నిరంతరం శ్రమిస్తున్న 108 సిబ్బంది. ఈ.ఎం.టీ కనపర్తి కళాధర్,ఈ.ఎం.టీ పద్మ పైలట్ సురేష్,పైలట్ రాజా ని మండల ప్రజలు ఎంతగానో అభినందించడం జరుగుతుంది....

# తమ్మినేని పరామర్శిస్తున్న ఎన్జీఆర్ ఫౌండేషన్ బాధ్యులు

## తమ్మినేని పరామర్శించిన ఎన్జీఆర్ ఫౌండేషన్ బాధ్యులు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రంను నేలకొండపల్లి ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని వారి స్వగృహం తెల్లారిపల్లిలో పరామర్శించారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు తీసుకొని డిశ్చార్జి అనంతరం స్వగ్రామం తెల్లారిపల్లిలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం విధితమే. ప్రస్తుతం తమ్మినేని ఆరోగ్య పరిస్థితి మెరుగుపడడంతో మరి కొద్ది రోజులలో తిరిగి ఆయన పార్టీ కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని, జిల్లాలో పార్టీ పూర్వ వైభవం సాధించేందుకు పార్టీ శ్రేణులకు అవసరమైన దిశా నిర్దేశం చేయాలని వారు ఆకాంక్షించారు. తమ్మినేని పరామర్శించిన వారిలో ఎన్జీఆర్ ఫౌండేషన్ బాధ్యులు పార్టీ నాయకులు చెరువు నరసింహారావు, గుత్త లక్ష్మీనరసయ్య, ఎస్కే జమాల్, మంకెనపల్లి నరసింహారావు, ఎస్ కె అబ్దుల్ ఉన్నారు.




# మార్కెట్ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి తీరు పై విచారణ.

## సిబ్బందితో లిఖితపూర్వక అభిప్రాయాలు..

## రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ కు నివేదికను అందిస్తాం మార్కెటింగ్ డియం..

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి వంతులు పై జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మమ్మద్ అబ్దుల్ అలీమ్ బుధవారం విచారణ చేపట్టారు. శనివారం మద్యం మత్తులో విదులకు హజరైన కార్యదర్శి వ్యవహారం పై సమగ్ర విచారణ చేపట్టారు. మార్కెట్ కార్యదర్శి, సూపర్వైజర్ లతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే విధంగా జూనీయర్ మార్కెట్ సూపర్ వైజర్స్ కార్యాలయం సిబ్బంది లను విడి విడిగా పిలిచి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు..ఈ విషయం పై మార్కెటింగ్ డీయం ఏం.ఏ.ఆలీమ్ ను వివరణ కోరగా..... మద్యం సేవించి కార్యాలయం కు వచ్చిన ఘటన పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమగ్ర విచారణ చేపట్టాం. అధికారులను, సిబ్బంది అభిప్రాయాలు తెలుసుకున్నారు. నివేదికను రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ కు అందించనున్నట్లు తెలిపారు. తదుపరి వారి అదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



# అర్ధరాత్రి దొంగల భీభత్సవం

## ఇంట్లో చోరబడి... సొత్తు చోరీ చేసి.. పారిపోతుండుగా పట్టుకున్న బాధిత కుటుంబం. పోలీసులకు అప్పగించిన వైనం..

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో దొంగల బీభత్సవంతో ఒక్కసారిగా మండలం ఉలిక్కిపడింది... ఆర్ధరాత్రి ఇంట్లో చోరబడి సొత్తుతోరీ చేసి పారిపోతూ ఉండగా ... బాధిత కుటుంబం ధైర్యం చేసి... .దొంగల ముఠా లో ఇద్దరు ను పట్టుకున్నారు. మరో ఇద్దరు పారిపోయారు. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని పైసంపల్లి గ్రామం లో మంగళవారం అర్ధరాత్రి దొంగలు భీభతవ్సం సృష్టించారు. గ్రామానికి చెందిన మల్లెల బ్రహ్మాచారి కుటుంబం ఇంటి బయట నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి తరువాత నలుగురు. దొంగలు ఇంటి చుట్టూ రెక్కీ నిర్వహించారు. ఇందులో ఇద్దరు దొంగలు మంచం కింద నుంచి దూరి ఇంట్లో చోరబడి వెండి...బంగారం చెవిదిద్దులు, సెల్ఫోన్ ను చోరీ చేశారు. అంతటి తో ఆగకుండా పక్కనే ఉన్న సీతారామయ్య ఇంట్లోకి చోరబడి బీరువా తీస్తుండుగా అలికిడికి బ్రహ్మాచారి నిద్ర నుంచి లేచి చూసే సరికి దొంగలు కనిపించారు. భయంతో కేకలు వేయటంతో స్థానికులు మేల్కోని పరుగులు తీసి దొంగల వెంటపడ్డారు. నలుగురులో ఇద్దరు దొరకగా.. మరో ఇద్దరు.



పరారయ్యారు.. ఇరువురు స్థానిక పోలీసులకు అప్పగించారు. దొంగలు స్థానికులా... లేక అంతరాష్ట్ర ముఠా నా అనే అనుమానాలువ్యక్తమవుతున్నాయి. వారం రోజుల క్రితమే స్థానిక దేవాలయంలో చోరబడి ఆభరణాలు చోరీ చేసిన ఘటన మరవకముందే దొంగల ముఠా గ్రామంలో అలజడి సృష్టించటంతో ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పోలీసులు గస్తీ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికే ఇంటింటా సీపీఐ.

## వరంగల్ లో ప్రారంభించిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం వరంగల్ నగరంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ ప్రచారాన్ని ప్రధానంగా ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి చేపడుతున్నామన్నారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సాధకబాధకాలను స్వయంగా అడిగి తెలుసుకుంటారని చెప్పారు. ముఖ్యంగా పేదల ఇండ్లు, ఇండ్ల స్థలాలు, గుడిసె వాసులకు పట్టాలు, రేషన్ కార్డులు, పెన్షన్ లు, సాగునీరు వంటి స్థానిక సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో ఆలస్యం జరుగుచున్నదని అన్నారు. దీంతో ప్రజలు హామీల అమలుపై ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వలివుల్లా




ఖాద్రి నాయకులు గుండె బద్రి బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, జన్ను రవి ల్యాదెళ్ల శరత్, తాళ్లపల్లి రహేల, కండె నర్సయ్య, టి. జాన్ పాల్, పరికరాల రమేష్, మస్కె సుధీర్ సంద్ర కుమార్ మనోహర్ శ్వేత చిలువేరి విజయ సారంగం చిరంజీవితదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరంగల్ జిల్లా ప్రజానాట్యమండలి పదవ మహాసభ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా ప్రజానాట్యమండలి 10 వ మహాసభ రామ సురేందర్ పవన్ ఉరుసుగుట్ట వరంగల్ లో జరిగింది. దీనికి అధ్యక్ష వర్గంగా సుఖ జానీ కలకోట్ల అఖిల్ వ్యవహరించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి శ్రీ సాంబరాజు యాదగిరి రాష్ట్ర ఉపాధ్యక్షులు హాజరై మాట్లాడుతూ ప్రజానాట్యమండలి 1943 లో ఏర్పడిందని అప్పటినుండి ఇప్పటివరకు ప్రజలను తన కళారూపాల ద్వారా చైతన్యవంతం చేస్తున్నారు సమాజంలో దోపిడి వ్యవస్థ పోవాలని సామాజిక, రాజకీయ, ఆర్థిక, అంతరాలు తొలగాలని శాస్త్ర సాంకేతిక అభివృద్ధి సామాన్య ప్రజలకు దక్కాలని సమాజంలో మూఢనమ్మకాలు పోవాలని ప్రకృతి సంపద ప్రజలందరికీ దక్కాలని ప్రజానాట్యమండలి కోరుతుంది అని అన్నారు. దేశంలో కులతత్వం, మతతత్వం, యుద్ధాలు, సామ్రాజ్య వాదం పోవాలని ప్రజలందరికీ శాంతి దక్కాలని అన్నారు.మాజీ కార్యదర్శి వలదాసు దుర్గయ్య కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఆమోదించడం జరిగింది తదుపరి నూతన కమిటీని తొమ్మిది మందితో ఎన్నుకోగా జిల్లా అధ్యక్షులు:-కలకోట్ల అఖిల్, జిల్లా కార్యదర్శి:-సుక్క జానీ ఉపాధ్యక్షులు:-జూపాక డప్పు రాజు,సహాయ కార్యదర్శి:-సిహెచ్ సరిత గారు, సభ్యులుగా రామకృష్ణ, అనిత,



రాకేష్, స్వాతి, మొగిలి, నూతన కమిటీగా వీరిని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు

# ప్రణాళిక బద్ధం గా వార్డు సభలు నిర్వహించండి.

## నగర మేయర్ గుండు సుధారాణి.

## వివిధ విభాగాల ఉన్నతాధికారులతో వార్డు సభల నిర్వహణ పై సమావేశం.ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిని భాగస్వాములు చేయండి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రణాళిక బద్ధం గా వార్డు సభలు నిర్వహించాలని నగర మేయర్ శ్రీమతి గుండులిప్రణాళిక బద్ధం గా వార్డు సభలు నిర్వహించండి నగర మేయ నిర్వహణ పై సమావేశం.ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిని భాగస్వాములు చేయండి.ప్రణాళిక బద్ధం గా వార్డు సభలు నిర్వహించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో వార్డు సభల నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా బల్దియా పరిధి లోని 66 వార్డుల్లో స్థానిక కార్పొరేటర్ ల సహకారం తో వారు సూచించిన వేదికల్లో నేటి నుండి (02 ఏప్రిల్) గ్రామ సభలు నిర్వహించాలని ప్రభుత్వం సూచించిన ఎజెండా ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిని ఇందులో భాగస్వాములను చేసి వారికి ఆయా పథకాల ద్వారా లభించిన సహకారాన్ని తెలియజేసేలా చూడాలని ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు వార్డు ల వారిగా వారు చేపట్టిన కార్యక్రమాల ను తెలిపేలా సమాచారాన్ని ఇంజనీరింగ్ విభాగం వారికి అందజేస్తే వారు సమగ్ర సమాచారం తో నివేదిక లు తయారు చేసి వాటిని ఆయా డివిజన్ ల వారిగా రూపొందించి అందజేయాలని అన్నారు.ఎండలు తీవ్రతరం అవుతున్న దృష్ట్యా పారిశుద్ధ్య సిబ్బందికి ఒక్కపూట పని విధానాన్ని అమలు చేయాలని పారిశు ధ్య, మలేరియా సిబ్బంది యాక్షన్ ప్లాన్ లో భాగం గా వారు చేపట్టాల్సిన కార్యక్రమాలు విధి గా కొనసాగాలని పూడిక తీతల (డీ స్లడ్జింగ్) చేపట్టుటకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసి మొత్త ప్రక్రియ 15 రోజుల్లో పూర్తి చేసేలా చూడాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి బిర్రు శ్రీనివాస్ డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్) సమ్మయ్య ఏం హెచ్ ఓ రాజేష్ ఆర్ ఓ లు బాకం సంతోష్ శ్రీనివాస్ శేహజాది బేగం తో పాటు సూపర్ వైజర్ లు నరేందర్ గోల్కొండ శ్రీను భాస్కర్ సానిటరీ ఇన్స్పెక్టర్



తదితరులు పాల్గొన్నారు. గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా బల్దియా పరిధి లోని 66 వార్డుల్లో స్థానిక కార్పొరేటర్ ల సహకారం తో వారు సూచించిన వేదికల్లో నేటి నుండి (02 ఏప్రిల్) గ్రామ సభలు నిర్వహించాలని ప్రభుత్వం సూచించిన ఎజెండా ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిని ఇందులో భాగస్వాములను చేసి వారికి ఆయా పథకాల ద్వారా లభించిన సహకారాన్ని తెలియజేసేలా చూడాలని ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు వార్డు ల వారిగా వారు చేపట్టిన కార్యక్రమాల ను తెలిపేలా సమాచారాన్ని ఇంజనీరింగ్ విభాగం వారికి అందజేస్తే వారు సమగ్ర సమాచారం తో నివేదిక లు తయారు చేసి వాటిని ఆయా డివిజన్ ల వారిగా రూపొందించి అందజేయాలని అన్నారు.ఎండలు తీవ్రతరం అవుతున్న దృష్ట్యా పారిశుద్ధ్య సిబ్బందికి ఒక్కపూట పని విధానాన్ని అమలు చేయాలని పారిశు ధ్య, మలేరియా సిబ్బంది యాక్షన్ ప్లాన్ లో భాగం గా వారు చేపట్టాల్సిన కార్యక్రమాలు విధి గా కొనసాగాలని పూడిక తీతల (డీ స్లడ్జింగ్) చేపట్టుటకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసి మొత్త ప్రక్రియ 15 రోజుల్లో పూర్తి చేసేలా చూడాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి బిర్రు శ్రీనివాస్ డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్) సమ్మయ్య ఏం హెచ్ ఓ రాజేష్ ఆర్ ఓ లు బాకం సంతోష్ శ్రీనివాస్ శేహజాది బేగం తో పాటు సూపర్ వైజర్ లు నరేందర్ గోల్కొండ శ్రీను భాస్కర్ సానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఐదుగురు గంజాయి స్మగ్లర్లకు 20 ఏళ్ల జైలు శిక్ష.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



ఆత్మకూర్ గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడిన ఐదుగురు నిందితులకు 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు, లక్ష రూపాయల జరిమానా విధిస్తూ హనుమకొండ మొదటి అదనపు జిల్లా కోర్ట్ న్యాయమూర్తి బి. అపర్ణాదేవి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు శాయంపేట, ఆత్మకూర్ మండలాలకు చెందిన పావురాల వెంకటేష్, అబ్బోజు వెంకటేష్,పరుపల్లి కార్తీక్, అనంతుల సాంబయ్య కొక్కరకొండ చంద్రయ్యలు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన నిందితులందరు, ఓ ముఠాగా ఏర్పడి, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం ప్రాంతంలో పెద్ద మొత్తంలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, ఎక్కువ మొత్తంలో మహారాష్ట్రలో విక్రయించేందుకు, రహస్యంగా కార్లో స్మగ్లింగ్ పాల్పడుతున్న ఐదు నిందితులను ఆత్మకూరు పోలీసులు చౌలపల్లి గ్రామ శివారు ప్రాంతంలో అరెస్ట్ చేసి వీరి నుండి 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అప్పటి ఆత్మకూరు ఇన్స్పెక్టర్ రాజలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నేరం రుజువు కావడంతో న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజమల్లారెడ్డి వాదించగా, ప్రస్తుతం ఇన్స్ స్పెక్టర్ ఆర్.సంతోష్,కోర్టు లైజన్ మహిళా ఆఫీసర్ కె. పరమేశ్వరి, కానిస్టేబుల్ ఆర్. ఉమేష్ పలువురు సాక్షులను కోర్టులో హాజరుపర్చారు.

# ఎం ఎస్ ఎం ఈ, కేంద్రీయ విద్యాలయం నిర్మాణంనకు స్థలాన్ని పరిశీలించిన.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బుధవారం సంగెం మండలం ఎల్గూరు రంగంపేట గ్రామంలో నిర్మించబోతున్న ఎం ఎస్ ఎం ఈ మరియు కేంద్రీయ విద్యాలయం నిర్మాణంనకు జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడటంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని అన్నారు.



# శ్రీ పాంచాలరాయ స్వామి( శ్రీ కృష్ణ) బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న.

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బుధవారం గీసుగోండ మండలం శాయంపేట గ్రామంలోని శ్రీ పాంచాలరాయ స్వామి( శ్రీ కృష్ణ) బ్రహ్మోత్సవాల్లో జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకముందు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.శ్రీ పాంచాలరాయ స్వామి( శ్రీ కృష్ణ) వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రాచీన ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామ పాలక సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సన్మానించారు.




# రుద్రవరం గ్రామంలో 13 వ రోడ్ లో బోర్ బావిలో నూతన పైప్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామం లో రోడ్ నంబర్ 13 వ రోడ్ లో బోర్ పైప్ దించి నీళ్లు అందిచటం జరిగింది సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి ఉపసర్పంచ్ బెజగం మహేష్, వార్డు సభ్యులు కట్ట సంపత్, బాణాల రాజు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలు అరెస్ట్.











వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తాళం వేసిన ఇళ్లల్లో చోరిలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు.వీరి నుండి పోలీసులు కుమారు పది లక్షల రూపాయల విలువ గల 35 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు లక్షల నగదు,టీవీలు, ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు, మొబైల్ ఫోన్లు, వాచ్‌లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టైన నిందితులు:1.బింగి రఘు ఏ సోనూ (19 సంవత్సరాలు), కొత్తూర్ జెండా, హనుమకొండ. 2.మహమ్మద్ అసద్ (19 సంవత్సరాలు),బొక్కలగడ్డ, హనుమకొండ చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ. పట్టుబడిన నిందితులు ఇద్దరు గంజాయి మద్యం అలవాట్లకు బానిసలై, వారి జల్సాల కోసం అవసరమైన డబ్బు ను సులభంగా డబ్బు సంపాదించాలని నిందితులు నూతనంగా నిర్మాణంలో ఉన్న ఇళ్లలో తాళం వేసి ఇండ్లలో చోరీ చేసేందుకు సిద్ధపడ్డారు.దీనితో నిందితుల్లో ఒక్కడైనబింగి రఘు ఏ సోనూ గత సంవత్సరం జనవరి మాసంలో హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తూరు, కుమార్ పల్లి, సుబేదారి పరిధిలో శ్రీనగర్ కాలనీ తాళం వేసి వున్న ఇండ్లలో చోరీలకు పాల్పడి బంగారు నగలు, వెండి వస్తువులు మరియు నగదు చోరీకి పాల్పడగా, మరో నిందితుడు మహమ్మద్ అసద్ గత నెల మార్చ్ 23వ తేదీన కాజీపేట ప్రాంతంలోని బాపూజీ నగర్‌లో తాళం వేసి ఉన్న ఇంటిలో చొరబడి టీవీలు, ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు, మొబైల్ ఫోన్లు, వాచ్‌లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను దొంగిలించాడు. ఈ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీ వినియోగించుకొని నిందితుల కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. బుధవారం ఉదయం హనుమకొండ బస్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న సమయంలో పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు తాము పాల్పడిన నేరాలను అంగీకరించారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్య ప్రదర్శించి ప్రాపర్టీ రికవరీ చేసిన హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్, ఎస్సై పర్సురాములు క్రైమ్ పార్టీ అశోక్ రావుఫ్ లను సీపీ అభినందించారు.

# కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూములు ఇచ్చిన.





## రైతులకు రుణపడి ఉంటాము

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో టెక్స్టైల్ పార్కు పనులు వేగవంతం అయ్యాయి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి టెక్స్టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో ఇండ్ల ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేసిన పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి బుధవారం గీసుగోండ మండలం కొనయమాకుల క్రాస్ రోడ్ వద్ద గల పి ఎస్ ఆర్ గార్డెన్ యందు కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో భూములు కోల్పోయిన సంగెం, గీసుగోండ మండలాల పరిధిలోని రైతులకు రాజీవ్ కాలనీలో నిర్మిస్తున్న ఇండ్లకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ సత్య శారద కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూముల కోల్పోయిన భూ నిర్వాసితులకు రుణపడి ఉంటాము అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో మాట్లాడి టెక్స్టైల్ పార్క్ పనులను వేగవంతం చేశారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో టెక్స్టైల్ పార్క్ పనులు ప్రారంభించిన అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేయలేదు అన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు.186 మంది లబ్ధిదారులకు మొదటగా 50 గజాల స్థలాలు కేటాయించినప్పటికీ, ఆ స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయడం కష్టమని గుర్తించి, మంత్రి శ్రీధర్ బాబు ప్లాట్ అలాట్మెంట్ జరిగిన రోజునే లబ్ధిదారుల సమక్షంలో ఈ విషయాన్ని గౌ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి 50 గజాల స్థలాన్ని 75 గజాలకు పెంచుతూ మంజూరు చేసామన్నారు. ఇదే నిజమైన ఇందిరమ్మ రాజ్యమని అన్నారు.రాజీవ్ గాంధీ టౌన్ షిప్ అభివృద్ధి పనులకు ఇప్పటికే 80 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నామని, ఇందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, వెటర్నరీ ఆసుపత్రి, సీసీ రోడ్లు, కల్వర్టు నిర్మాణం, 11 కె.వి 3 ఫేజ్ 5 వైర్ ఎల్టీ లైన్స్, కొత్త ఎం ఎస్ ఎం ఈ క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పర్యటన అనంతరం భూ నిర్వాసితులకు గృహ నిర్మాణం కోసం 863 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేసామన్నారు. భూ నిర్వాసితులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో భాగంగా లేఔట్ చేసిన వారికి డ్రా సిస్టం ద్వారా ప్లాట్లు కేటాయించామని అన్నారు.ప్రాంత అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కూడా సహకారం అందిస్తున్నారు అని అన్నారు.అలాగే అక్రమ లేఅవుట్లు, కబ్జాలపై కఠిన చర్యలు తీసుకుంటాం అని,చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై ఉక్కు పాదం మోపుతాం అన్నారు.

# ఇటీవల మరణించిన 34 వ డివిజన్ శివనగర్ చెందిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన.

## వరంగల్ డిసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరాటే ప్రభాకర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 34 వ డివిజన్లో శివనగర్ కు చెందిన విద్య మారి ప్రశాంత్ నాయి బ్రాహ్మణ అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగినది వారి కుటుంబానికి శివనగర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ . కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటామని, వారికి కాంగ్రెస్ పార్టీ ఏదైతే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తా ఉందో నాయకులతో చర్చించి మంజూరు చేయిస్తామని అదేవిధంగా ఆ కుటుంబం కు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది.



# వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను అక్రమంగా తయారు చేస్తున్న ఉమానాగ్ పాలిమర్స్' పై టాస్క్‌ఫోర్స్ కొరడా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగర శివారు ఏనుమాముల మార్కెట్ సమీపంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను తయారు చేస్తున్న నిల్వ ఉంచిన 'ఉమానాగ్ పాలిమర్స్' కంపెనీపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 12,00,000/- (పన్నెండు లక్షల రూపాయల) విలువ గల నిషేధిత ప్లాస్టిక్ గ్లాసుల ఉత్పత్తులు ముడి సరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు.కేసు వివరాలు వరంగల్ మహా నగరంలో పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ నియంత్రణ విషయంలో కఠినంగా వ్యవహరించాలనే నిర్ణయంతో, వరంగల్ పోలీసు కమిషనర్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్ ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఎ.సి.పి. మధుసూదన్ పర్యవేక్షణలో, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జి. బాబులాల్ తన సిబ్బందితో కలిసి తోట ప్రసాద్ నడుపుతున్న 'ఉమానాగ్ పాలిమర్స్' తయారీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ పై దాడి చేశారు.తనిఖీల్లో భాగంగా, పర్యావరణానికి అత్యంత హానికరమైన ప్రభుత్వం నిషేధించిన తక్కువ మైక్రాన్ కలిగిన ప్లాస్టిక్ గ్లాసులను భారీగా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. దాదాపు 12 లక్షల విలువైన స్టాక్‌ను స్వాధీనం చేసుకుని, షాప్ ఓనర్ తోట ప్రసాద్ (గా/శీ సాంభమూర్తి, 54 సంవత్సరాలు, పద్మశాలి, నివాసం: హెచ్.నెం. 16-4-1119, శివనగర్, వరంగల్) పై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగినది.తీసుకున్న చర్యలు పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ( జి డబ్ల్యు ఎం సి) హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం అధికారులు సదరు నిర్వాహకుడికి రూ. 50,000/- (యాభై వేల రూపాయలు) జరిమానా విధించడంతో పాటు, యూనిట్‌కు నోటీసులు జారీ చేశారు. ఈ తనిఖీల్లో జి డబుల్యు ఎం సి అధికారులు భాస్కర్, గోల్కొండ శ్రీను, జె. భీమయ్య పాల్గొన్నారు వ్యాపారస్తులకు సి.పి. హెచ్చరిక ఆహార



భద్రత మరియు పర్యావరణం విషయంలో నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ నియంత్రణ చట్టం మరియు పర్యావరణ పరిరక్షణ నిబంధనలు పాటించని వారిపై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ దాడిలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జి. బాబులాల్, సబ్ ఇన్‌స్పెక్టర్ బి. ఉప్పలయ్య, ఏఎస్ఐ కె. సుధాకర్, కానిస్టేబుళ్లు మహమ్మద్ గౌస్ పాషా, అంజయ్య, శ్యామ్‌సుందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు: అమరవాది లక్ష్మీనారాయణ గారికి ఘన విజయం

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**




?తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవికి కోర్టు పర్యవేక్షణలో ఈరోజు జరిగిన కౌంటింగ్‌లో అమరవాది లక్ష్మీనారాయణ గారు 6 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాము.?నీల రవీందర్ (రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి మరియు సామాజిక కార్యకర్త) గారు లక్ష్మీనారాయణ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:

?"న్యాయస్థానం పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా జరిగిన ఈ ఎన్నికల్లో లక్ష్మీనారాయణ గారు గెలవడం సంతోషదాయకం. వారి నాయకత్వంలో ఆర్యవైశ్య మహాసభ మరింత బలోపేతం అవుతుందని, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి వారు కృషి చేస్తారని ఆశిస్తున్నాను. వారి పదవీ కాలం విజయవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను."?శుభాకాంక్షలతో:నీల రవీందర్‌రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి,సామాజిక కార్యకర్త.

## శ్రీ చైతన్య స్కూల్ ఆదిభట్ల బ్రాంచ్ లో

# తల్లిదండ్రులకు పాదపూజ

**హైదరాబాద్ నీలగిరి వార్త (మార్చి 31):**

స్థానిక శ్రీ చైతన్య ఆదిభట్ల పాఠశాలలో సోమవారం నిర్వహించిన స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి,విద్యార్థుల చేత తమ తల్లిదండ్రులకు పాద పూజ చేయించి, వారి నుండి విద్యార్థులకు ఆశీర్వాదాలను అందజేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దిల్సుక్నగర్ విద్యాసంస్థల ఎ జి ఎం ఎం వెంకటరెడ్డి హాజరై, మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటినుండి సంస్కారం సామాజిక విలువలతో కూడిన విద్యను అందించాలని ఈ దిశగా తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా హ్యాపీ క్లబ్ 2.0 నిర్వహించి తల్లిదండ్రులను ఉత్సాహపరిచే విధంగా వివిధ రకాల ఆటలు ఆడించి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు రవీందర్ రెడ్డి ,రవితేజ. కోఆర్డినేటర్స్ పుల్లారావు, రవికుమార్. ప్రిన్సిపల్స్ సతీష్, హుస్సేన్. డీన్స్ మహిపాల్ రెడ్డి, సాయికుమార్,ఏ వో వెంకటేశం,ఇస్మాయిల్ ఇన్చార్జులు తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పూలపల్లి నూతన సర్పంచ్ గా ఎన్నికైన నుండి

**పూలపల్లి గ్రామ అభివృద్ధి నా లక్ష్యం**

**ప్రజల సంక్షేమమే నా ధ్యేయం**

**గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న**


**గ్రామ సర్పంచ్ ఎలిమెల భాగ్యలక్ష్మి మహేందర్ రెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

**గ్రామ సర్పంచ్ గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు.**

లి పూలపల్లి పంచాయతీ ఎన్నికల గెలిచిన వెంటనే పారిశుద్ధ్యతను దృష్టిలో ఉంచుకొని గత రెండేళ్లగా గ్రామంలో పలు గ్రామపంచాయతీ పనులకు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారులి గ్రామములో ఉన్న డ్రైనేజ్ సమస్యను పరిష్కరించి ప్రజలకు అనారోగ్యాల పాలు కాకుండా అండర్ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడం జరిగింది

లి గత కొన్ని నెలలుగా బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు ఎంతో ఇబ్బందుల్లో ఉన్న సమస్యను వికారాబాద్ డిపోకు వెళ్లి పలు గ్రామాల నాయకులం కలిసి పూలపల్లి మీదుగా బస్సు వచ్చే విధంగా సమస్యను తీర్చడం జరిగిందని గ్రామ సర్పంచ్ అన్నారు లి గ్రామంలో పొలాలకు వెళ్లే రైతులకు రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలను లేకుండా సొంత నిధులతో పూర్తి చేయించి రైతులకు సమస్యలు లేకుండా పూర్తి చేయడం జరిగిందని అన్నారులి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పది లక్షల నిధులతో డ్వాక్రా మహిళ భవనాన్ని నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ రైతులతో గ్రామంలో రైతు మీటింగ్లో ఏర్పాటు చేసి తమ సమస్యలను తెలుసుకునేందుకు ముందుకు వెళు_న్నామని అన్నారు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించే విధంగా పలు చర్యలు చేపట్టి విద్యార్థులతో భోజనం చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజా సమస్యలపై ప్రతి సారి గ్రామసభలు ఏర్పాటు చేసి తోడుగా నిలుస్తామన్నారు గ్రామంలో చదువుతున్న విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేయడం జరిగిందన్నారు బాలాజీ సర్ గ్రామ కామన్ నిర్మాణం కోసం సహకారం అందించారు ప్రభుత్వ పాఠశాల కాంపౌడ్ వాల్ కు ఎనర్జీ ఎస్ 650000 తో స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు గ్రామం నుండి పలు గ్రామాలకు వెళ్లి రోడ్లతో ప్రజలు సమస్యతో ఇబ్బంది పడుతున్నారని గ్రామంలోని మున్సిపల్ కార్మికులతో కలిసి గుంతలను పూడ్చి వేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ అన్నారు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ క్రింద 20 లక్షలతో గ్రామంలో సిసి రోడ్ నిర్మాణం



చేపట్టడంతో గ్రామం కి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు అదేవిధంగా మున్సిపల్ కార్మికులను సన్మానించడంలో ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సర్పంచ్ ట్రైనింగ్ లో పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి కోసం నాయకులను అధికారులను కలిసి చర్చించడం జరిగిందని ఆదర్శ గ్రామంగా తీర్చని లక్ష్యంగా పూలపల్లిలో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో వీధిదీపాలు మరమ్మతు చేయించడం జరిగింది. గ్రామంలో నీటి సమస్యపై మరమత్తు చేయించడం జరిగిందని గ్రామానికి ఇంకా మునుముందు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి పదంగా 100% అభివృద్ధి చేసి తీరుతానని గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు

# ఫూల్స్ డే కాదు కూల్ డే జరుపుకుందాం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల లో పిల్లలతో చెట్లు నాటిస్తూ ఎప్రిల్ కూల్ డే ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1న ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ ఫూల్స్ డే జరుపుకుంటారు ఈ సందర్భభంగా ప్రజల్లో నవ్వులు పంచుతూ సరదాగా గడిపే రోజుగా ఈ రోజును గుర్తిస్తున్నారు ఈ రోజు స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య సరదా జోకులు, చిన్నపాటి మోసాలు చేసి నవ్వులు పంచుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది విద్యార్థులు, యువత సరదా ఆటలు, వినోద కార్యక్రమాలలో పాల్గొని ఆనందంగా గడపడం ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి నవ్వుల పండుగను ఆస్వాదించడం చేస్తారు అయితే, ఈ రోజు సరదా కోసం మాత్రమే జరుపు కోవాల్సిందని ఎవరికి నష్టం కలిగించే విధంగా లేదా అపార్థాలకు దారి తీసే విధంగా ప్రవర్తించకూడదని అన్నారు పరస్పర గౌరవం, బాధ్యతతో వ్యవహరించడం ద్వారా ఈ రోజును సంతోషంగా జరుపుకోవాలని దీనికన్నా ముఖ్యమైన ఫూల్స్ డే కి బదులు విరివిగా చెట్లను నాటి కూల్స్ డే జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ. కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, ఎగోళం మాదవి యాస నవ్య విద్యార్థులు పాల్గొన్నారు





# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత













**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ**

**మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

ఆధ్యాత్మిక చింతన మనిషి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, అది మానసిక ప్రశాంతతకు మూలాధారమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజుపల్లెలో గ్రామంలో జరిగిన శ్రీ మహంకాళి, బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు..

ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వారు మాట్లాడుతూ దేవాలయాల్లో జరిగే ఉత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడులు, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో, ధ్యానం, భక్తి, ఆధ్యాత్మిక ఆలోచనలు మనసుకు నెమ్మదిని, ఆత్మకు ఆనందాన్ని కలిగిస్తాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా భక్తి భావనతో పాటు సామాజిక సమగ్రత కూడా బలపడుతుందని ఆయన పేర్కొన్నారు ఇచట మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు దంపతులు కాంగ్రెస్ నేతలు కౌన్సిలర్లు ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోహినేని లహరి కరుణాకర్ సర్పంచ్ తిరుపతి ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు తదితరులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఉద్యోగులకు ఘన వీడ్కోలు కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడలో బుధవారం రోజున పదవీ విరమణ పొందుతున్న మరియు బదిలీ అయిన ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.

పదవీ విరమణ పొందిన వారు: కొడిమ్యాల నాగరాజు అసిస్టెంట్ ఇంజనీర్ఆరెల్లి లక్ష్మి స్వీపర్బదిలీపై వెళ్లిన వారు: సగ్గు నాంపెల్లి -- జూనియర్ అసిస్టెంట్

(శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నుండి కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానానికి)

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివారి శేష వస్త్రం కప్పి ఆశీర్వచనాలు అందజేశారు.

ఆలయ ఈఓ రమాదేవి స్వామివారి చిత్రపటం మరియు లడ్డూ ప్రసాదం అందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ పాల్గొని శాలువాతో సత్కరించారు. భీమేశ్వర సదన్, వేములవాడ టిఎన్జిఓస్ స్పెషల్ యూనిట్ (మినిస్టీరియల్ మరియు 4వ తరగతి సిబ్బంది యూనియన్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు



# హనుమాన్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

**కామారెడ్డి హనుమాన్ జయంతి శోభాయాత్ర నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు.**

**శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలి: జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా 02.04.2026 నాడు సాయంత్రం 5 గంటల నుండి కామారెడ్డి పట్టణంలో శోభాయాత్ర నిర్వహించబడనున్నది. ప్రజల సౌకర్యార్థం మరియు ట్రాఫిక్ రద్దీ నివారణ కోసం క్రింది విధంగా ట్రాఫిక్ మార్పులు (డైవర్షన్స్) అమలు చేయబడుతున్నాయి:?? 1. ర్యాలీ ప్రారంభ స్థలం -- కోదూరు హనుమాన్ టెంపుల్కోదూరు హనుమాన్ టెంపుల్ నుండి ర్యాలీ ప్రారంభం కానున్నందున, నిజాంసాగర్ చౌరస్తా నుండి జీవధాన్ వైపు వెళ్లే వాహనదారులు మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ప్రత్యామ్నాయ రోడ్డును వినియోగించగలరు.?? 2. భారీ వాహనాలు మరియు ఫోర్ వీలర్స్కు మార్గదర్శకాలుకామారెడ్డి పట్టణంలోకి ప్రవేశించవలసిన భారీ వాహనాలు, బస్సులు మరియు ఫోర్ వీలర్స్ టేక్రియాల్ బైపాస్ చౌరస్తా మార్గం ద్వారా పట్టణంలోకి ప్రవేశించాలి.?? 3. హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలకు సూచనలుకామారెడ్డి నుండి హైదరాబాద్ వైపు వెళ్లే బస్సులు మరియు ఫోర్ వీలర్స్ నిజాంసాగర్ చౌరస్తా మార్గాన్ని ఉపయోగించకుండా,?? కామారెడ్డి బస్టాండ్?? టేక్రియాల్ బైపాస్మార్గం ద్వారా హైదరాబాద్ వైపు ప్రయాణించగలరు.?? పై ట్రాఫిక్ మార్పులను గమనించి, హనుమాన్ జయంతి శోభాయాత్ర విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కామారెడ్డి పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తున్నది.

మీ సహకారం సురక్షిత ప్రయాణ సౌకర్యం అని పేర్కొన్నారు.




# వేములవాడ పురపాలక సంఘం కార్యాలయం అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేసిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పురపాలక సంఘం కార్యాలయంలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు బడ్జెట్ సమావేశాన్ని కౌన్సిలర్లకు కనీసం వారం రోజుల ముందు సమాచారం ఇవ్వాలని సమావేశంలో అభ్యంతరం వ్యక్తం చేసిన కౌన్సిలర్లు

గడువు ఇవ్వకుండా బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించడం పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్లు గడువు ఇవ్వకుండా బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించిన తీరుపై జరుగుతున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలోని మినిట్స్ బుక్కులో నమోదు చేయాలని కోరిన కౌన్సిలర్లు తర్వాత నమోదు చేస్తామని వెల్లడించిన కమిషనర్ సంపత్ కుమార్ సమావేశం జరుగుతుండగా అభ్యంతరాలు అంశాలను నమోదు చేయాల్సిన మినట్స్ బుక్ రాయడంలో రహస్యం ఎందుకని నిలదీసిన కౌన్సిలర్లు ఇప్పటికిప్పుడే రాయాలని పట్టుబట్టి బయట ఇంచి నిరసన వ్యక్తం చేసిన రామతీర్థపు మాధవి, ఏనుగు జ్యోతి, వెంగళ అనిత, వాసాల లావణ్య, కుమ్మరి శంకర్, వెంగల శ్రీనివాస్, ముత్యం, బోనాల సాగరిక, మామిండ్ల అమర్శలు కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు







# మజ్జిగ పంపిణీ చేసిన జిఎం రాధాకృష్ణ..






**ఉద్యోగుల క్రమశిక్షణ, నిబద్ధత, సమిష్టి కృషి వల్లే విజయం- రాధాకృష్ణ..**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ బుధవారం కే.కే ఓసీ పై గని కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ పెరుగుతున్న ఎండల దృష్ట్యా కార్మికుల దహార్థం మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా 104 శాతం చేరుకోవడం చారిత్రాత్మక రికార్డు అని సింగరేణిలో మూడోవ స్థానంలో మందమర్రి ఏరియా నిలిచిందని అన్నారు. కే.కే ఓసీపీ సహా ఏరియా కార్మికులు, ఉద్యోగులు సాధించిన అద్భుతమైన విజయాలను కొనియాడారు. 31 మార్చి నాటికి కేకే ఓసీపీ ఏకంగా 10,909.44 టన్నుల బొగ్గు రవాణా చేసి సరికొత్త రికార్డు సృష్టించిందని అన్నారు. అలాగే మార్చి 2026లో సాధించిన 2,30,464 టన్నుల అత్యధిక నెలవారీ డిస్పాచ్ సింగరేణిలో మరో ముఖ్యమైన మైలురాయి అని అన్నారు. కేకే ఓసీ ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నాటి నుంచి నేటి వరకు ఇదే అత్యధిక డిస్పాచ్ గా నమోదు కావడం విశేషమని హర్షం వ్యక్తం చేశారు. కేకే 5 భూగర్భ గని నూరు శాతం ఉత్పత్తి చేసి విజయం సాధించిందని మందమర్రి ఏరియా మొత్తం ఉత్పత్తి పురోగతిలో కేకే ఓసీపీ కీలక పాత్ర పోషిస్తోందని, ఇక్కడి పనితీరు సంస్థ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని స్పష్టం చేశారు. ఈ భారీ విజయం కేవలం ఉద్యోగుల క్రమశిక్షణ, నిబద్ధత మరియు సమిష్టి కృషి వల్లే సాధ్యమైందని ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో మరిన్ని లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. సౌర విద్యుత్ రంగంలో ముందంజగా ఉన్నట్లు తెలిపారు. మందమర్రి కాసిపేటలోని 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ 47.48 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని సాధించిందని ఇది నిర్ణీత లక్ష్యంలో 106 శాతం అన్నారు. కాసిపేట 50 మెగావాట్ల సోలార్ ప్లాంట్ 20.40 మిలియన్ యూనిట్ల (105%) ఉత్పత్తిని సాధించి, సింగరేణి వ్యాప్తంగా రెండవ స్థానంలో ఉందని తెలిపారు. ప్రాసెసింగ్ ఓవర్ బర్డన్ ప్లాంట్ ద్వారా మట్టి నుండి ప్రతిరోజూ 1500 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఉత్పత్తి చేస్తున్నామని దీనిని భూగర్భ గనుల్లో స్టోయింగ్ కోసం వినియోగిస్తున్నామని, ఇందులో 500 క్యూబిక్ మీటర్లను ప్రత్యేకంగా కాసిపేట వన్ గని కోసం కేటాయిస్తున్నట్లు వివరించారు. కేకే వన్ డిస్పెన్సరీలో అత్యాధునిక ఫిజియోథెరపీ విభాగాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. మౌలిక సదుపాయాలు, కార్మికుల వినోదం మరియు శుభకార్యాల కోసం సి.ఇ.ఆర్ క్లబ్ మరియు అన్ని కమ్యూనిటీ హాల్స్ ను ఏసీ సౌకర్యంతో ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, డిజిఎం ఐ.ఇ.డి కిరణ్ కుమార్, గని అధికారులు ఎం. మల్లయ్య, ఎన్. వెంకటవంశీధర్, ఎస్. రమేష్ పాల్గొన్నారు.

# శాత్రాజుపల్లిలో నిర్వహించిన మహంకాళి బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవానికి బీజేపీ నేతలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**

**వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శాత్రాజుపల్లిలో నిర్వహించిన మహంకాళి బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరై భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని దేవతల ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు కలిసి శ్రీ రెడ్డబోయిన గోపిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ మహోత్సవంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ వంతడుపుల సుధాకర్ పిన్నింటి హన్మండ్లు మహంకాళి శ్రీను రేగుల రాజకుమార్ జవ్వాజి రాజశేఖర్ బిల్లా కృష్ణ యశ్వంత్ కురుమ సంఘం సభ్యులు మేకల చిన్నయ, శ్రీనివాస్ రఘుపతి, గుడిసె మనోజ్, వినోద్ మహేందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగింది.



# కామారెడ్డిలో గంజాయి పట్టివేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా పోలీసులు చేపట్టిన తనిఖీల్లో గంజాయి పట్టుబడింది. అక్రమంగా తరలిస్తున్న 1.6 కిలోల గంజాయిని పట్టుకుని 9 మందిని అరెస్ట్ చేసినట్లు కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం ఆమె మీడియాతో మాట్లాడారు. ఏఎస్పీ చైతన్యరెడ్డి మాట్లాడుతూ నమ్మదగిన సమాచారంతో దేవునిపల్లి పోలీసులు ఇల్చిపూర్ శివారులో వీఐపీ వెంచర్ వద్ద తనిఖీలు చేపట్టారన్నారు. దాంతో అక్కడున్న కొందరు వ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేయగా వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారని తెలిపారు. పోలీసుల విచారణలో నిందితులు మహారాష్ట్ర నుంచి గంజాయి తెప్పించి చిన్న చిన్న ప్యాకెట్లలో కామారెడ్డి, నిజామాబాద్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్టుగా తేలిందన్నారు. వారి వద్ద నుంచి 1.6 కిలోల గంజాయి, రెండు బైకులు, 8 మొబైల్స్, రూ.3 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.50 వేలు ఉంటుందని ఏఎస్పీ తెలిపారు. ఎన్?డీపీఎస్? యాక్ట్? ప్రకారం నిందితులపై కేసు నమోదు చేశామన్నారు. నిందితుల్లో గాంధారికి చెందిన మంజ వెంకట్రాం, గాంధారి మండలం చద్మల్ తండాకు చెందిన బామన్ అమర్ సింగ్, గుడిమెట్ గ్రామానికి చెందిన అర్ల మధుసూదన్ రావు ఉన్నారని వెల్లడించారు. అలాగే రాజాంపేటకు చెందిన దేవుని పృథ్వీ, కామారెడ్డి పట్టణంలోని ఉస్మాన్ పురా కాలానికి చెందిన షేక్ సమీర్, షేక్ అహ్మద్, బతుకమ్మ కుంటకు చెందిన లాలమ్మల ప్రశాంత్ కుమార్, కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన ఆండే సంజయ్, శ్రీగాధ నరేష్?లను కొనుగోలుదారులుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్, దేవునిపల్లి ఎస్సై రంజిత్, సీసీఎస్ ఎస్సై ఉస్మాన్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు కళాశాల యంత్రాంగం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం కళాశాలలో అన్ని విభాగాల పీజీ, యూజీ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సమన్వయకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ మొత్తం 94 కార్యక్రమాలు విభిన్న రంగాల్లో ప్రజా పాలనకు సంబంధించిన కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం పెంపొందించడంతో పాటు ప్రజా సమస్యలపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా ప్రతి విభాగం తన ప్రత్యేకతకు అనుగుణంగా వర్క్‌షాప్‌లు, విస్తరణ ఉపన్యాసాలు, పాఠ్య ప్రణాళిక రూపకల్పన, క్లాస్‌రూమ్ మరమ్మతులు, కార్యాలయ నిర్వహణ మెరుగుదల, గ్రంథాలయ ప్రదర్శనలు, పరిశుభ్రత కార్యక్రమాలు, చెట్ల నాటకం వంటి పలు కార్యక్రమాలను చేపట్టాలని ప్రిన్సిపల్ సూచించారు. అధ్యాపకులు, విద్యార్థులు కలిసి సమన్వయంతో ఈ కార్యక్రమాలను అమలు చేస్తే సమాజానికి ఉపయోగకరమైన ఫలితాలు సాధ్యమవుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 12వ తేదీ వరకు నిరంతరంగా నిర్వహించేలా విభాగాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసి, క్రమబద్ధంగా అమలు చేయాలని అన్ని విభాగాల అధిపతులకు ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సహాయక రిజిస్ట్రార్ శ్రీలత, వివిధ విభాగాల అధిపతులు పాల్గొని కార్యక్రమ నిర్వహణపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కళాశాల స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.



# శ్రీ భూదేవి నీలాదేవి సమేత శ్రీ గుజరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా.





## అంగరంగ వైభవంగా గిరి ప్రదక్షణ హంస వాహనంపై స్వామి ఊరేగింపు, కోలాట నృత్యాలు, పూల వర్షాలు, మంగళహారతులు, ఎడ్లబండ్ల ఊరేగింపు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



శ్రీ భూ నీలాదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం పౌర్ణమి (గోవిందరాజుల పున్నమి) రోజు గిరి ప్రదీక్షలో స్వామివారు హంస వాహనంపై కూర్చుని చిన్న రథం పై బయలుదేరినారు ఎడ్లబండ్లు హరినామ కీర్తనలు హరే రామ హరే కృష్ణ భజనలు మహిళా మనుల కోలాట నృత్యాలు, పూల వర్షాలు, మంగళహారతుల, అర్చక స్వాముల, మంత్రంతో ఎంతో వైభవంగా శ్రీ గోవిందరాజుల గుట్ట చుట్టూ గిరి ప్రదక్షణ కార్యక్రమము కనుల విందుగా కొనసాగుతూ ఉంది, దీనికి ముఖ్య అతిథులుగా వికాస తరంగిణి ప్రచారకర్త శ్రీమాన్ ప్రభుజీ మరియు 27వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ పాల్గొనగా ఆలయ చైర్మన్ మరి పెల్లి సంజీవరావు, ఈవో అద్దంకి నాగేశ్వరరావు, ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్ , గోవిందాద్రి సేవాదళ్ అధిక రంజిత్ అనువంశిక అర్చకుల సారధ్యంలో ప్రారంభించినారు కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి తో శ్రీ గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాలను ప్రభావాలు గిరిప్రదక్షిణతో మొదలుకొని పురవీధుల గుండా రేపు సాయంత్రం వరకు శ్రీ దుర్గేశ్వర స్వామి నిలయం ముందు వరకు చేరుకుంటుంది ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, ఖల్నాయక్, కొమ్ము రాజకుమార్, శ్రీధర్, ఆదినారాయణ, పద్మా శ్రీనివాస్, సాయితేజ్ ,సాగర్, వెంకట్, శివ ,అరుణ్ ,గోపి, రాధాకృష్ణ, చందర్, గణేష్, క్రాంతి ,అర్చక స్వాములు వేణుమాధవ్ స్వామి, శ్రీకాంత్ స్వామి, వేణు స్వామి, కిరణ్ స్వామి ,అరుణ్ స్వామి, రామస్వామి, గోవింద స్వామి, హేమంత్ స్వామి, కృష్ణ స్వామి ,గోవిందాద్రి సేవాదళ్ కర్తలు ధనలక్ష్మి, శ్రీదేవి, వాణి, అరుణ, సుజాత ,మంజుల, సునీత ,సుమలత, రేష్మ, సరిత ,రజిని ,స్వామి, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినూత్న న్యూరో అండ్ జనరల్ హాస్పిటల్‌ను ప్రారంభించిన.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వినూత్న న్యూరో అండ్ జనరల్ హాస్పిటల్‌ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రి సౌకర్యాలను పరిశీలించి, వైద్య సిబ్బందితో మాట్లాడారు. పరకాల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అత్యాధునిక పరికరాలు, నిపుణులైన వైద్యులతో ఆస్పత్రి ఏర్పాటు చేయడం ఉపయోగకరమని అన్నారు.



# ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలిచే భరోసా

**ముఖ్యమంత్రి సహాయనిధి.":చేవెళ్ల శాసనసభ్యులు,కాలే యాదయ్య**

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబ్ పేట్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 24 మంది లబ్ధిదారులకు 10 లక్షల 40వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన స్థానిక శాసనసభ్యులు " కాలే యాదయ్య" ఈ సందర్భంగా లిఎమ్మెల్యే కాలే యాదయ్య లి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు కందాడ నాగిరెడ్డి, మండల సర్పంచుల అధ్యక్షులు మాలిష్ బలవంత్ రెడ్డి,ఎల్లకొండ మాజీ సర్పంచ్ రావు గారి వెంకట్ రెడ్డి, లింగంపల్లి ఎంపీటీసీ సర్పంచ్ వడ్ల పరమేష్, ముబారక్పూర్



ఉపసర్పంచ్, పార్వతమ్మ రాములు, కుమార్,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

# గ్రావెల్ రోడ్డుకి భూమి పూజ నిర్వహించి రోడ్డు పనులు ప్రారంభించిన- మరకాల లక్ష్మారెడ్డి

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 1, నీలగిరి వార్త న్యూస్:**

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో దశాబ్దాల కాలం నుండి రైతుల పొలాలకు వెళ్ళేటువంటి రోడ్డు సరిగ్గా లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు అని అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యుడు జారే ఆదినారాయణ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది, ఎమ్మెల్యే వెంటనే స్పందించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి 12 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది, కొంగల నాగులు ఇంటి వద్ద నుండి జలగం వెంగళరావు ప్రాజెక్టు వరకు ట్రావెల్ రోడ్డు మంజూరు చేయబడింది, ఈరోజు భూమి పూజ నిర్వహించి స్థానికంగా ఉన్న దేవాలయంలో అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించరు , ఈ కార్యక్రమం గురించి మరకల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ముందుంటున్నారు. ఈ కార్యక్రమంలోనేలపట్ల శ్రీనివాస్ రెడ్డి, చావా తిరుపతిరావు, గుడిమెట్ల శ్రీను, మిద్దే శివాజీ, అచ్చిన అప్పారావు ( వార్డ్ నెంబర్ ), బినిని రామకృష్ణ ( వార్డ్ మెంబర్ ), మాజీ సర్పంచ్ కురం కృష్ణ,మరి కొంతమంది రైతులు పాల్గొన్నారు...





# ఇంటింటికి సిపిఐ, ప్రజా సమస్యల పై నిత్యం పోరాటం.



**సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

భారత కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఏప్రిల్ 1నుండి 10వ తేదీ వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాచుపల్లి మండలం నిజాంపేట్, ప్రగతి నగర్లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పై అలుపెరుగని పోరాటం చేసేది కేవలం భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమే అని గుర్తు చేశారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ 1925 డిసెంబర్ 26వ తేదీన కన్పూర్లో ఆవిర్భవించింది. అలాగే సంపూర్ణ స్వాతంత్రం కోసం తీర్మానం చేసిన మొదటి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అని గుర్తు చేశారు. కేరళ, పశ్చిమ బెంగాల్, శ్రీకాకుళం భూపోరాటాలు, తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం లాంటి అనేక పోరాటాలు నిర్వహించి అనేక మంది ప్రాణాలు త్యాగం చేసింది భారత కమ్యూనిస్ట్ పార్టీ అని అన్నారు. గతంలో అయినా ఇప్పుడు అయినా భూమి ఆకాశం వున్నన్ని రోజు సిపిఐ పార్టీ ఉంటుంది పేద ప్రజా సమస్యల పై పోరాటం చేస్తుంది అని అన్నారు. బాచుపల్లి మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించము అని ప్రజా సమస్యల పై దీక్షలు చేశాము అని గుర్తు చేశారు. ముఖ్యంగా దోమల నివారణ ముఖ్యమైన సమస్యగా మారింది అని, నిత్యావసరల ధరలు తగ్గించాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని, సిఎంసీ, నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని రోడ్లు, డ్రైనేజ్ పెండింగ్లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అలాగే దేశ వ్యాప్తంగా కార్మిక కొడ్లు రద్దు చేయాలనీ కార్మిక సంఘాల నిరసన చేస్తున్నాయి అని కనుక కార్మిక వెతిరేక కొడ్లను ఆపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, నర్సింహా, కృష్ణ, దుర్గయ్య, శ్రీను, శంకర్, మహేష్, మల్లేష్, వాసు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

